Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శనివారం, సెప్టెంబరు 20, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## సింగర్ జుబీన్ గార్గ్ కన్నుమూత



గౌహతి: ప్రఖ్యాత అస్సామీ గాయకుడు జుబీన్ గార్గ్(52) కన్నుమూశారు. సింగపూర్‌లో శుక్రవారం స్కూబా డైవింగ్ చేస్తుండగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందికి గురయ్యారు. ఆయన ప్రాణాలు కాపాడేందుకు సహచరులు సీపీయూ చేశారు. వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఐసీయూలో చికిత్స పొందుతూ జుబీన్ తుదిశ్వాస విడిచినట్లు నార్త్ ఈస్ట్ ఇండియా ఫెస్టివల్ నిర్వాహకుడు శ్యామ్‌కానూ మహంత వెల్లడించారు. 'యా అలీ'గా ప్రసిద్ధుడైన జుబీన్ గార్గ్ ఈ వేడుకలో పాల్గొనడం కోసమే బుధవారం ఇండియా నుంచి సింగపూర్ చేరుకున్నారు. స్థానికంగా స్థిరపడిన అస్సాం ప్రజలతో కలిసి స్కూబా డైవింగ్ కోసం పడవలో బయలుదేరారు. సముద్రంలో స్కూబా డైవింగ్ చేస్తుండగా శ్వాస సంబంధిత సమస్య తలెత్తింది. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు సమాచారం.



### ముఖ్యమంత్రి రేవంత్ ఢిల్లీలో

## జల్సాలు చేస్తున్నారు

### :::బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్: కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి తెలంగాణ రైతాంగానికి మరణ శాసనం రాస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో జల్సాలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు మండిపడ్డారు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని మూడు రోజుల కిందట కర్ణాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటే దున్నపోతు మీద వాన పడ్డట్టుగా సిఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విరుచుకుపడ్డారు. కేవలం 100 టిఎంసీల కోసమే ఆల్మట్టి ఎత్తు పెంచడం లేదన్న కేటీఆర్, కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. అక్కడా కాంగ్రెస్సే, ఇక్కడా కాంగ్రెస్సే అయినా మాట్లాడే దమ్ము, తెలంగాణ రైతుల పొట్టగొడుతుంటే ఆపే ధైర్యం లేవా? అని రేవంత్ ను నిలదీశారు. ఈ కుట్రపై ముఖ్యమంత్రి రేవంత్ తో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జాతీయ పార్టీకి జాతీయ విధానం ఉండాలని, కర్ణాటక రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని, ఇక్కడి రైతులను బలిస్తారా? అని ప్రశ్నించారు. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రను వెంటనే అడ్డుకోకపోతే రైతులతో కలిసి మహొద్యమాన్ని నిర్మిస్తామని

(మిగతా 2వ పేజీలో)

# బీఆర్ఎస్ కోసమే యూరియా డ్రామా



- గోదావరి, కృష్ణాలో ఏ ప్రాజెక్టు కింద ఎంత నీటిని వాడుతున్నామో తెలియట్లేదు
- ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- 'కాళేశ్వరం'పై విచారణను సీబీఐకి ఇస్తే 48 గంటల్లో తేలుస్తామన్న కిషన్‌రెడ్డి ఎక్కడ?
- సరిపడా యూరియా ఇవ్వకుండా రాష్ట్రంపై కేంద్రం కక్ష సాధిస్తోందని ఆరోపణ
- కేసీఆర్, ఎల్ అండ్ టీ వల్లే మెట్రో రైలు అంచనా వ్యయం పెరిగిందన్న సీఎం
- సుప్రీం తీర్పునకు అనుగుణంగా 'స్థానికం'పై ముందుకెళ్తామని వెల్లడి
- కండువాలు కప్పినంత మాత్రాన ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు కాదని వ్యాఖ్య

న్యూఢిల్లీ: కృష్ణా, గోదావరి నదుల్లో ఏ ప్రాజెక్టు కింద ఎంత నీటిని వినియోగిస్తున్నామన్న లెక్కలు ప్రభుత్వం వద్ద లేవని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గోదావరి జలాల్లో రాష్ట్రానికి 968 టీఎంసీల నీటి కేటాయింపులున్నా అందులో ఎంత నీటిని వాడుతున్నామన్న దానిపై స్పష్టత కొరవడిందన్నారు. శుక్రవారం ఢిల్లీలో వివిధ అంశాలపై సీఎం రేవంత్ మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఇందులో భాగంగా నీటి వినియోగ లెక్కల గురించి ఆయన వివరించారు.

'గోదావరిలోని 968 టీఎంసీల నీటి కేటాయింపుల్లో ఎన్ని టీఎంసీల నీటిని రాష్ట్రం వాడుకుంటోందో ఎవరికీ తెలియదు. ఏ ప్రాజెక్టు కింద ఎంత నీటిని వాడుతున్నదీ.. ఎంత ఆయటక్టుకు నీళ్లిస్తున్నదీ తెలియకుండా గత ప్రభుత్వం అంతా గందరగోళం చేసింది. ఒక ప్రాజెక్టు ఆయకట్టును ఇంకో ప్రాజెక్టు కింద ఉన్న ఆయకట్టులో కలిపి చూపించింది. దీంతో ఏ ప్రాజెక్టు కింద ఎంత ఆయకట్టు ఉందో, ఎంత నీటిని వినియోగిస్తున్నామో రాష్ట్రం వద్ద లెక్కల్లేవు. అందుకే ఆ లెక్కలు తయారు చేయాలని అధికారులను ఆదేశించాం. అది పూర్తయితేనే తెలంగాణకు మిగిలిన నీటి వాటా ఎంతో తెలుస్తుంది. ఆ మిగిలిన నీటి వాటాను వినియోగించుకునేలా తుమ్మిడిహెట్టి వంటి ప్రాజెక్టులను చేపడతాం'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మాణంపై మహారాష్ట్రకు వెళ్లి అక్కడి ప్రభుత్వంతో చర్చిస్తామని తెలిపారు. ఇక కృష్ణాలోనూ పరీవాహకం ఆధారంగా 904 టీఎంసీలను కోరుతున్నామని.. అందులో నికర, వరద, మిగులు జలాలన్నీ కలిపి ఉన్నాయని సీఎం వివరించారు.

### 'కాళేశ్వరం'పై సీబీఐ విచారణకు జాప్యం ఎందుకు?

కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వం సీబీఐని కోరినా కేంద్రం ఎందుకు జాప్యం చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 'కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణకు ఇస్తే 48 గంటల్లో తేలుస్తామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గతంలో ప్రకటించారు. కానీ ఇంతకాలం అవుతున్నా కనీసం ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయట్లేదు? ప్రాజెక్టు లోపాల్లో కుట్రదారులెవరో తేల్చాల్సి ఉన్నా, సమగ్ర విచారణ జరగాల్సి ఉన్నా కేంద్రం ఎందుకు జాప్యం చేస్తోంది? విచారణ జరగకుండా కేటీఆర్ ఆపుతుంటే దానికి కిషన్‌రెడ్డి సహకరిస్తున్నారు. వాళ్లిద్దరి మధ్య అంత అవినాభావ సంబంధం ఉంది'అని సీఎం ఆరోపించారు.

### హైకోర్టు చెప్పినట్లుగా ఈ నెలాఖరులోగా 'స్థానికం'కష్టసాధ్యం..

స్థానిక సంస్థల ఎన్నికలను హైకోర్టు విధించిన ఈ నెల 30లోగా నిర్వహించడం కష్టసాధ్యమని.. దీనిపై ఎలా ముందుకెళ్లాలో న్యాయ నిపుణులతో చర్చిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. 'బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన మూడు బిల్లులను రాష్ట్రపతి ఆమోదానికి పంపాం. బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్

(మిగతా 2వ పేజీలో



ఫిరాయింపు ఎంఎల్ఎలకు

## మళ్లీ నోటీసులు



నేటి నుంచి యధాతథంగా

## ఆరోగ్య సేవలు అందుబాటులోకి



## వచ్చే నెలలో మోడీ, ట్రంప్ భేటీ

# తప్పని యూరియా తిప్పలు


కూపన్ల కోసం రైతుల పోటాపోటీ

- కూపన్ల కోసం పెద్దసంఖ్యలో రావడంతో నెలకొన్న తోపులాట
- కారేపల్లిలో రెండు చోట్ల వేలాదిగా బారులు.. తోపులాటలో సొమ్మసిల్లిన ఏఓ
- అడవిదేవులపల్లిలో తోపులాటలో గాయపడిన మహిళ మృతి



కారేపల్లి/అడవిదేవులపల్లి: ఒక్క బస్తా యూరియా దక్కించుకునేలా కూపన్ కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. ఖమ్మం జిల్లా కారేపల్లి సొసైటీకి 890 బస్తాల యూరియా రాగా, శుక్రవారం కూపన్లు జారీ చేస్తున్నారనే సమాచారంతో మహిళలు సహా పెద్దసంఖ్యలో రైతులు వచ్చారు. కారేపల్లి ఎస్సై బి.గోపి, ఏఓ భట్టు అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో రైతులను నియంత్రించేందుకు శ్రమ పడాల్సి వచ్చింది. రైతుల ఉరుకులు పరుగులు, తోపులాటలో ఒకరిపై ఒకరు పడగా, కొందరు వాహనాలపై పడటంతో స్వల్ప గాయాలయ్యాయి. తొక్కిసలాటలో ఏఓ అశోక్‌కుమార్ కూడా సొమ్మసిల్లడంతో కారేపల్లి పీహెచ్‌సీకి, అక్కడి నుంచి ఖమ్మం ఆస్పత్రికి

(మిగతా 2వ పేజీలో



### మైనారిటీల సంక్షేమానికి

## రెండు పథకాలు

### రెండు పథకాలకు రూ.30 కోట్లు

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్


హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల కలలు సాకారం చేసే దిశగా అడుగులు వేస్తోందని, ఎవరూ వెనుకబడకుండా అందరికీ సమా న అవకాశాలు ఇవ్వడమే తమ సంకల్పమని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

(మిగతా 2వ పేజీలో)

### పదవీ విరమణా?

## రాజీనామానా?

- వివరాలు తెలుసుకొని మూడు వారాల్లో అఫిడవిట్ వేయండి
- ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి కేసులో పిటిషనర్‌కు హైకోర్టు ఆదేశం



## బ్రిటన్ రాజు కానుకగా ఇచ్చిన మొక్క నాటిన ప్రధాని

న్యూఢిల్లీ: బ్రిటన్ రాజు చార్లెస్%-%3 తనకు 75వ పుట్టిన రోజు సందర్భంగా కానుకగా పంపిన కదంబ మొక్కను శుక్రవారం ప్రధాని మోదీ అధికార నివాస ప్రాంగణంలో నాటారు. 'తల్లి పేరుతో ఒక చెట్టు' అన్న ప్రధాని మోదీ నినాదం ప్రేరణతోనే రాజు చార్లెస్ ఈ మొక్కను పంపారని ఢిల్లీలోని బ్రిటిష్ హై కమిషన్ కార్యాలయం తెలిపింది. ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్కను నాటాలంటూ ప్రజలకు ప్రధాని మోదీ పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తు చేసింది. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రధాని మోదీ, చార్లెస్%-%3 కట్టుబడి ఉన్నారనేందుకు ఈ కానుకే ఒక ఉదాహరణ అని తెలిపింది. ఈ నెల 17వ తేదీన ప్రధాని మోదీ



(మిగతా 2వ పేజీలో)

# బీఆర్ఎస్ కోసమే యూరియా డ్రామా

90 రోజుల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు చెప్పింది. ఆ అధికారం సుప్రీంకు ఉందా? అని రాష్ట్రపతి సుప్రీంకు రెఫరెన్స్ ఇచ్చింది. ఆ రెఫరెన్స్‌పై సుప్రీం తీర్పు రిజర్వ్ చేసింది. ఆ తీర్పు వచ్చే వరకు స్థానిక సంస్థలపై నిరీక్షిస్తాం. ఆ తర్వాతే తదుపరి కార్యాచరణ చేపడతాం'అని సీఎం రేవంత్ తెలిపారు.

**కేసీఆర్, ఎల్ అండ్ టీ తప్పులకు ప్రజలపై భారమా?**

హైదరాబాద్ మెట్రో విస్తరణలో ఎల్ అండ్ టీ సంస్థ తీరును ముఖ్యమంత్రి తప్పుపట్టారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ సహకరించాలని.. లేకపోతే ప్రభుత్వపరంగా ఏం చేయాలో ఆలోచిస్తామన్నారు. 'మెట్రో విస్తరణలో భాగంగా 76 కి.మీ. కనెక్టివిటీ జరగాలి. ఇది పూర్తి కావాలంటే ఎల్ అండ్ టీతో ఒప్పందం చేసుకోవాలని కేంద్రం షరతు పెడుతోంది. కానీ మెట్రోతో మాకు నష్టాలు వస్తున్నందున కొత్త పనులు చేయలేమని ఎల్ అండ్ టీ అంటోంది. కేసీఆర్, ఎల్ అండ్ టీ చేసిన తప్పిదాలు, భూసేకరణలో జాప్యం వల్ల రూ. 13 వేల కోట్లుగా ఉన్న అంచనా వ్యయం కాస్తా రూ. 20 వేల కోట్లకు పెరిగింది. వాళ్లు చేసిన తప్పిదాలకు రాష్ట్ర ప్రజలు భారం భరించాలా? ఈ విషయంలో ప్రభుత్వాన్ని ఎల్ అండ్ టీ డిక్టేట్ చేయజాలదు'అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. రాష్ట్రానికి సరిపడా యూరియా ఇవ్వకుండా కేంద్రం రాష్ట్రంపై కక్ష సాధిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. 'రాష్ట్రానికి సీజన్‌లో 9.8 లక్షల టన్నుల యూరియా అవసరం ఉంది. కానీ 2 లక్షల టన్నుల యూరియాను కేంద్రం సరైన సమయానికి సరఫరా చేయలేదు. ఈ విషయంలో బీఆర్ఎస్‌కు తిరిగి జీవం పోసేలా బీజేపీ డ్రామాలాడింది. ఇదే అదునుగా బీఆర్ఎస్ ప్రజల్లో యూరియా లేదని ఒక అస్థిరతను సృష్టించడం.. రైతులు ఎక్కువగా కొనుగోళ్లు చేయడంతో సమస్య పెద్దదైంది. బీఆర్ఎస్‌ను నిలబెట్టేందుకు కేంద్రం రైతులకు నష్టం చేస్తోంది'అని సీఎం ఆరోపించారు.

**కండువాలు కప్పితే పార్టీ మారినట్లు కాదు..**

ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై సుప్రీం తీర్పునకు అనుగుణంగా నడుచుకోవాలని స్పీకర్‌కు సూచించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. అయితే పార్టీ కండువాలు కప్పుకున్నంత మాత్రాన ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు కాదన్నారు. 'కండువా కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదు. నేను ఈరోజు ఎంతో మందికి కండువాలు కప్పాను. వారికి కప్పిన కండువా ఏదో వారికే తెలియదు. ఎవరి ఇంటికి వెళ్తే ఏం భోజనం పెడతారో ముందే తెలియదు కదా? బీఆర్ఎస్ ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల జీతాల్లోంచి ప్రతి నెలా రూ. 5 వేలు ఆ పార్టీ ఫండ్‌కు వెళ్తున్నాయి.




తమ పార్టీకి 37 మంది ఎమ్మెల్యేల బలం ఉంది కాబట్టి ఆ మేరకు సమయం కేటాయించాలని అసెంబ్లీలో హరీశ్‌రావు ఆన్ రికార్డుగా చెప్పారుగా'అని సీఎం గుర్తుచేశారు.

**బీఆర్ఎస్‌లో ఆస్తుల గొడవతో కాంగ్రెస్‌కు సంబంధం లేదు..**

బీఆర్ఎస్‌లో కవిత ముసలం పుట్టిందని సీఎం అన్నారు. వేలాది మందిని పొట్టన పెట్టుకున్న పాపం ఊరికే పోదు కదా? అంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, సంతోష్‌రావులు కలిసి కవితపై మూకుమ్మడిగా దండయాత్ర చేస్తున్నారని.. అయితే ఈ ఆస్తుల గొడవతో తమ పార్టీకి సంబంధం లేదన్నారు.

**మావోలతో చర్చించాలి..**

కేంద్రం మావోయిస్టులతో చర్చలు జరిపేందుకు ముందుకు రావాలని సీఎం రేవంత్ సూచించారు. ఉగ్రవాదులతోపాటు దాయాది దేశమైన పాకిస్తాన్‌తో చర్చలు జరుపుతున్న కేంద్రం.. మావోయిస్టులతో చర్చిస్తే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. వాళ్లూ ఈ దేశ ప్రజలే కదా.. మన అక్కాతమ్ముళ్లే కదా అని పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ ఢిల్లీలో జల్సాలు చేస్తున్నారు

హెచ్చరించారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఎందుకు పనికిరాకుండా పోతుందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో 90 శాతం పనులు పూర్తైన పాలమూరు రంగారెడ్డి పథకం నిర్వీర్యం అవుతుంటే పాలమూరు బిడ్డగా చెప్పుకునే రేవంత్ చూస్తూ ఊరుకోవడం దారుణమన్నారు. ఇంతేకాదు కర్నాటక నుంచి కృష్ణా నీళ్లు రాకపోతే జూరాలే నిండదన్న కేటీఆర్, రేవంత్ మొదలుపెట్టిన నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం కూడా పడావు పడుతుందన్నారు. ఆల్మట్టి ఎత్తు పెంపు ఖర్చుతో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేసిన అవినీతి ఆరోపణలను కేటీఆర్ తిప్పికొట్టారు. కేవలం ఐదు అడుగుల ఎత్తు పెంచేందుకు అవసరమైన భూసేకరణ కోసమే 70 వేల కోట్లు ఖర్చు చేయడంతో పాటు లక్షా 30 వేల ఎకరాలను భూమిని సేకరిస్తున్నామని కర్ణాటక ప్రభుత్వం చెపుతుందన్నారు. మరి 5 అడుగుల భూసేకరణకే అంత ఖర్చయితే, 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంపింగ్ స్టేషన్లు, 203 కిలోమీటర్ల టన్నెల్స్, 1700 కిలోమీటర్ల కాలువలు.. 40 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే కాళేశ్వరం ప్రాజెక్టుకు 93 వేల కోట్ల ఖర్చు చేయడంలో తప్పేం ఉందన్నారు.

**కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ జీవధార**

సమైక్య రాష్ట్రంలో ఆరు దశాబ్దాల పాటు జరిగిన అన్యాయాన్ని సరిచేసిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ జీవధార అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ కు కల్పతరువు, కామధేనువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ నేతలు చేసింది చిల్లర,డొల్ల, దుర్మార్గ ప్రచారమే అన్న సత్యాన్ని తెలంగాణ ప్రజలు ఇప్పటికైనా తెలుసుకోవాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఆల్మట్టి ఎత్తు పెంపు అంశం సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉందని కేటీఆర్ గుర్తుచేశారు. 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కృష్ణా వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్- 2 ఇచ్చిన అనుమతిపై సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసిందన్నారు. . ఎత్తు పెంపుతో మన రైతాంగ హక్కులు దెబ్బతింటాయని వాదించి స్టే తెచ్చిందని తెలిపారు. 2014లో తెలంగాణ ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఈ పోరాటాన్ని కొనసాగించి సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసి ఆ స్టే కొనసాగేలా చేశారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉండగానే కర్ణాటక సర్కారు ఇంత దుర్మార్గమైన నిర్ణయం తీసుకుంటే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ప్రశ్నించడం లేదని కేటీఆర్ నిలదీశారు.



**మొద్దు నిద్ర వీడని రేవంత్**

కర్ణాటక ప్రభుత్వ నిర్ణయంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ వెంటనే స్పందించి సుప్రీంకోర్టుకు వెళ్తామని ప్రకటించారని, కానీ రేవంత్ మాత్రం ఇంకా మొద్దు నిద్ర వీడలేదని కేటీఆర్ విమర్శించారు. మహారాష్ట్ర మద్దతు కూడగట్టుకుని సుప్రీంలో పోరాడాల్సిన బాధ్యత తెలంగాణ ముఖ్యమంత్రిపై ఉందన్న కేటీఆర్, గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు కోసం కేసీఆర్ పక్క రాష్ట్రాల సిఎంలతో స్వయంగా మాట్లాడి, అభ్యంతరాలను తొలగించి ప్రాజెక్టును పూర్తిచేశారని చెప్పారు. అయితే తెలంగాణ ప్రయోజనాలను కాపాడాలన్న చిత్తశుద్ధి రేవంత్ కు లేకపోవడం ఇక్కడి ప్రజల దురదృష్టం అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును బలిపెట్టి గోదావరి జలాలను ఏపీకి ధారాధత్తం చేస్తున్న ఇప్పుడు కృష్ణా జలాలను కర్ణాటకకు దోచిపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలోని రెండు జీవనదులపై తెలంగాణ రైతుల హక్కులను కాలరాస్తున్న ఈ దుర్మార్గ జలదోపిడీకి వ్యతిరేకంగా న్యాయపోరాటం చేయడంతో పాటు రైతులతో కలిసి బీఆర్ఎస్ మహోద్యమాన్ని నిర్మిస్తుందని స్పష్టం చేశారు.

# మైనారిటీల సంక్షేమానికి 2 పథకాలు

వెల్లడించారు. తెలంగాణ మైనారిటీల సంక్షేమం కో సం కాంగ్రెస్ ప్రభుత్వం మరో చారిత్రాత్మక అడుగు వేసిందని అన్నారు. సచివాలయంలో రెండు కొత్త పథకాలను శుక్రవారం లాంచనంగా ఆయన ప్రారంభిం చారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన, రేవంతన్నా కా సహారా %-% మిస్కీన్ల కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు సంబంధించిన పోర్టల్‌ను ఏర్పాటు చేసిన ట్లు మంత్రి వెల్లడించారు. ఈ రెండు పథకాలను ము స్లిం మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వితంతువులు, విడాకులు పొందినవారు, అనాథలు, అవివాహిత మహిళలు చిన్న వ్యా పారాలు మొదలుపెట్టి స్వయం ఉపాధి పొందేలా ఇం దిరమ్మ యోజన తోడ్పడుతుందని తెలిపారు. ఫకీర్, దుదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాలు ఇవ్వడం వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తుందని అన్నారు. ఈ రెండు పథకాలకే ప్రభుత్వం రూ.30 కోట్లు కేటాయించడం మైనారిటీల పట్ల అంకితభావానికి నిదర్శనమని స్పష్టం చేశారు. తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరించి రెండు నెలలు పూర్తయిన కొద్ది రోజుల్లోనే ఇలాంటి కొత్త పథకాలు ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. లబ్ధిదారులు ఈ సా యాన్ని కుటుంబాభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, వక్ఫ్ బోర్డు చై ర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, గ్రంథాలయాల చైర్మన్ డా. రియాజ్, కో-ఆపరేటివ్ యూనియన్ చైర్మ న్ మనలా మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటన్ రాజు కానుకగా ఇచ్చిన మొక్క నాటిన ప్రధాని

తన నివాస ప్రాంగణంలో మొక్కను నాటుతున్నప్పటి వీడియోను బ్రిటిష్ హై కమిషన్ కార్యాలయం శుక్రవారం ఆన్‌లైన్‌లో షేర్ చేసింది. ఇద్దరు నేతల మైత్రి, పర్యావరణ పరిరక్షణపై ఇద్దరి నిబద్ధతకు ఇది ప్రతీకని తెలిపింది. జూలైలో బ్రిటన్‌లో ప్రధాని మోదీ పర్యటన సమయంలో రాజు చార్లెస్%-%3 సోనొమా మొక్కను బహుమతిగా అందజేశారు. 'కామన్వెల్త్, యూకే%-%భారత్ ఉమ్మడి భాగస్వామ్య విజన్%-%2035కు వాతావరణ, పరిశు భ్రమైన ఇంధన రంగాలే కీలకం' అని బ్రిటిష్ హైకమిషన్ తెలిపింది.

# ఐఫోన్ కోసం బారులు..బారులు



ముంబై: యాపిల్‌కు చెందిన ఐఫోన్లకు క్రేజ్ అంతా ఇంతా కాదు. యాపిల్ తన కొత్త ఐఫోన్ 17 సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లను శు క్రవారం అధికారికంగా విక్రయించడం ప్రారంభించింది. ఈ ఫోన్ల కోసం ముంబై, న్యూఢిల్లీ, బెంగళూరు, పుణె నగరాల్లో యాపిల్ స్టోర్ల వద్ద జనం బారులు తీరారు. ఉదయం ఐఫోన్లు కొనుగోలు చేయడానికి లైన్లో నిలబడిన సమయంలో కొంతమంది మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో భద్రతా సిబ్బంది జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. దేశంలోని నాలుగు అధికారిక యాపిల్ స్టోర్ల వద్ద కూడా అర్ధరాత్రి నుంచే భారీగా జనసందోహం కనిపించింది. ఐఫోన్ కొనుగోలు కోసం ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బికెసి) స్టోర్ వెలుపల భారీ సంఖ్యలో ప్రజలు అర్ధరాత్రి నుంచే క్యూలలో నిలబడ్డారు. యాపిల్ ఈ నెల 9న జరిగిన తన వార్షిక కార్యక్రమం 'ఓన్ డ్రాపింగ్'లో ఐఫోన్ 17 సిరీస్‌ను ఆవిష్కరించింది. ఈ సిరీస్‌లో ఐఫోన్ 17, ఐఫోన్ ఎయిర్, ఐఫోన్ 17 ప్రో, ఐఫోన్ 17 ప్రో మాక్స్ మోడళ్లు ఉన్నాయి. ఈ కొత్త మోడళ్లను యాపిల్ అధికారిక వెబ్‌సైట్, స్టోర్లతో పాటు ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కూడా ఆర్డర్ చేసుకోవచ్చు.

**ప్రారంభ ధర రూ.82,900**

యాపిల్ కంపెనీ ఐఫోన్ 17 ప్రొ, ప్రొ మాక్స్ మోడళ్లతో పాటు రెగ్యులర్ ఐఫోన్ 17, ఆల్ న్యూ ఐఫోన్ ఎయిర్‌ను ప్రవేశపెట్టింది. వీటి ధరలు రూ.82,900 నుంచి రూ.2.3 లక్షల మధ్య ఉన్నాయి. ఐఫోన్ 17 సిరీస్ ప్రారంభ ధర రూ.82,900గా నిర్ణయించారు. దీనిలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న ఐఫోన్ ఎయిర్ ఇప్పటివరకు యాపిల్ రూపొందించిన అత్యంత సన్నని మోడల్‌గా గుర్తింపు పొందింది. దీని ప్రారంభ ధర రూ.1.20 లక్షలుగా ఉంది. ఇక కొత్త గాడ్జెట్లలో రియల్-టైమ్ ట్రాన్స్‌లేషన్ ఫీచర్‌తో ఎయిర్‌పాడ్స్ 3 ప్రొను కూడా కంపెనీ ప్రవేశపెట్టింది. ఇవి ప్రపంచంలో తొలిసారిగా హృదయ స్పందన రేటును చూపించే వైర్‌లెస్ ఇయర్‌బడ్‌లు ఉన్నాయి. అత్యుత్తమ ఇన్-ఇయర్ యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్ టెక్నాలజీని కలిగి ఉన్న వీటి ధర రూ.25,900గా ప్రకటించారు. యాపిల్ వాచ్ లైనప్‌లో మూడు మోడళ్లను ఆవిష్కరించారు. వాచ్ ఎస్ఇ 3 ప్రారంభ ధర రూ.25,900 కాగా, వాచ్ సిరీస్ 11 ధర రూ.46,900గా ఉంది. అగ్రశ్రేణి మోడల్ వాచ్ అల్ట్రా 3 ధర రూ.89,900గా ప్రకటించారు. అల్ట్రా 3లో ఆఫ్-గ్రేడ్ కమ్యూనికేషన్ కోసం ఉపగ్రహ కనెక్టివిటీ ఉంది. సిరీస్ 11లో 24 గంటల బ్యాటరీ బ్యాకప్, ఎస్ఇ3లో ఎల్లప్పుడూ ఆన్‌లో ఉండే డిస్‌ప్లే ప్రత్యేకతగా నిలిచాయి. ఈ కొత్త లాంచ్‌లతో యాపిల్ అభిమానుల్లో విశేష ఉత్సాహం నెలకొంది.

# ఫిరాయింపు ఎంఎల్ఎలకు మళ్లీ నోటీసులు

హైదరాబాద్ : 'మీ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరినట్లు మీ వద్ద ఇంకా ఏమైనా ఆధారాలు ఉన్నాయా?' అని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బిఆర్ఎస్‌కు నోటీసు పంపించారు. అదే విధంగా ఫిరాయింపు ఎమ్మెల్యేలకు కూడా స్పీకర్ కార్యాలయం నుంచి శుక్రవారం నోటీసులు జారీ అయ్యాయి. తాము పార్టీ మారలేదు, బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామని అనడానికి ఇంకా మీ వద్ద ఇంకా ఏమైనా ఆధారాలు ఉన్నాయని ఎమ్మెలకు పంపించిన నోటీసులలో స్పీకర్ పేర్కొన్నట్టు తెలిసింది. కాగా తమ పార్టీకి చెందిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరినందున వారిపై పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటు వేయాలని బిఆర్ఎస్ ఇదివరకే స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. అయితే స్పీకర్ నిర్ణయం తీసుకోకుండా జాప్యం చేస్తున్నారని, కనీసం ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు కూడా ఇవ్వలేదని బిఆర్ఎస్ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీంతో సుప్రీం కోర్టు ఈ నెలాఖరులోగా విచారణ ప్రారంభించాలని ఆదేశించింది. దీంతో కాంగ్రెస్‌లో చేరారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల అనర్హత పిటీషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ ప్రారంభించారు. తొలుత బిఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్ల ఆధారంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ పది మంది ఎమ్మెల్యేలకు నోటీసులు పంపించగా, వారిలో ఎనిమిది మంది లిఖితపూర్వకంగా సమాధానాలు అందజేశారు. నోటీసులు అందుకున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఈ నెల 2వ తేదీలోగా స్పీకర్‌కు లిఖితపూర్వకంగా సమాధానాలు ఇవ్వాల్సి ఉండగా, వారిలో ఇద్దరు మినహా మిగతా వారంతా సమాధానాలు ఇచ్చారు. తాము కారు దిగలేదని, పార్టీ కండువా వేసుకున్నంత మాత్రాన పార్టీ ఫిరాయింపుగా పరిగణించ రాదని వారు స్పీకర్‌కు తెలిపారు. నోటీసులకు వారి నుంచి వచ్చిన సమాధానం ఆధారంగా స్పీకర్ ఇప్పుడు బిఆర్ఎస్‌కు నోటీసు పంపించారు. వారు పార్టీ మారినట్లు మీ వద్ద ఇంకా ఏదైనా ఆధారాలు ఉన్నాయా? అని నోటీసులో పేర్కొన్నారు.

# నేటి నుంచి యధాతధంగా ఆరోగ్య సేవలు అందుబాటులోకి

రాష్ట్ర ప్రభుత్వంతో నెట్‌వర్క్ ఆసుపత్రి అసోసియేషన్ ప్రతినిధుల చర్చలు సఫలీకృతమయ్యాయి. శనివారం నుంచి యథాతథంగా ఆరోగ్యసేవలు అందుబాటులోకి రానున్నాయి. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుప్రతులు సమ్మె విరమించాయి. మంత్రి దామోదర్‌ని నెట్‌వర్క్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం రాత్రి కలిశారు. బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహతో వారు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలు వారి మధ్య చర్చకు వచ్చాయి. చర్చల అనంతరం సంతృప్తి చెందిన వారు శుక్రవారం నుంచి ఆరోగ్యశ్రీ సేవలు యధావిధిగా కొనసాగిస్తామని హామీ నిచ్చారు. పేదలకు వైద్య సేవలందించడంలో ప్రభుత్వానికి నెట్‌వర్క్ ఆసుపత్రులు సహకరిస్తున్నాయి. ఈ సందర్భంగా4 ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ప్రతినిధులను మంత్రి దామోదర రాజనర్సింహా అభినందించారు. ఈ చర్చల్లో భాగంగా ప్రతి నెల నిధులు విడుదల చేస్తామని మంత్రి దామోదర రాజనర్సింహా వారికి భరోసా నిచ్చారు. దీంతో ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగింపుకు నెట్‌వర్క్ ఆసుపత్రులు తమ సుముఖతను వ్యక్తపర్చాయి. చర్చలు ఫలప్రదంగా ముగియడంతో పేదలకు అందాల్సిన ఆరోగ్యశ్రీ సేవలు శనివారం నుంచి అందుబాటులోకి రానున్నాయి.

# వచ్చే నెలలో మోడీ, ట్రంప్ భేటీ

న్యూఢిల్లీ: మలేషియాలో అక్టోబర్‌లో జరగ నున్న ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి ప్ర ధాని నరేంద్ర మోడీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హాజరు కానున్నారు. ఈ సం దర్భంగా ఇరువురు నేతలు చర్చలు జరుపు తారని వార్తలు వస్తున్నాయి. భారత్‌పై ట్రం ప్ భారీగా సుంకాలు విధించిన తరువాత ఇరువురు నేతలు భేటీ కావడం ఇదే తొలి సారి. ఈ సమావేశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది.

# పదవీ విరమణా? రాజీనామానా?

## వివరాలు తెలుసుకొని మూడు వారాల్లో అఫిడవిట్ వేయండి
## ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి కేసులో పిటిషనర్‌కు హైకోర్టు ఆదేశం

హైదరాబాద్: ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన వెంకట్రామిరెడ్డి తన అఖిల భారత సర్వీస్‌కు పదవీ విరమణ చేశారా.. లేక రాజీనామా చేశారా.. అన్న వివరాలు లేకుండా పిటిషన్ దాఖలు చేస్తే ఎలా అని పిటిషనర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వం నుంచి వివరాలు తెలుసుకొని మూడు వారాల్లో అదనపు అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. 2021, నవంబర్‌లో జరిగిన మండలి ఎన్నికల్లో ఎమ్మెల్యే కోటాలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా మాజీ ఐఏఎస్ వెంట్రామిరెడ్డి ఎన్నికైన విషయం విదితమే. ఈ ఎన్నిక చట్టవిరుద్ధమంటూ జగిత్యాల జిల్లాకు చెందిన జె.శంకర్‌తోపాటు మరొకరు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. '2007 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ వెంకట్రామిరెడ్డి 2021, నవంబర్ 15 వరకు అధికారిగా కొనసాగారు. బీఆర్ఎస్‌లో చేరే ఉద్దేశంతో స్వచ్ఛంద పదవీవిరమణ నోటీసు సమర్పించారు. అయితే ఐఏఎస్ అధికారుల స్వచ్ఛంద పదవీ విరమణ నియమాల మేరకు నోటీసు ఇచ్చిన మూడు నెలల్లో డీవోపీటీ ఆమోదం తప్పనిసరి. కానీ, వెంకట్రామిరెడ్డి ఎటువంటి రాజీనామా చేయలేదని, పదవీ విరమణ పత్రాలు తమకు అందలేదని నిర్ధారించింది. ప్రభుత్వ అధికారిగా కొనసాగుతున్న వ్యక్తి ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 6(1) ప్రకారం పోటీకి అనర్హుడు. వెంటనే అతన్ని అనర్హుడిగా ప్రకటిస్తూ.. ఎన్నిక రద్దు చేయాలి'అని పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్‌సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్ ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. వాదనలు విన్న ధర్మాసనం.. పూర్తి వివరాలు తెలుసుకొని అదనపు అఫిడవిట్ వేయాలని చెబుతూ విచారణ వాయిదా వేసింది.

# తప్పని యూరియా తిప్పలు

తరలించారు. చివరకు కూపన్లను జిన్నింగ్ మిల్లులో ఇస్తామని చెప్పడంతో రైతులు అక్కడికి పరుగులు తీశారు. అక్కడికీ వేలాదిగా చేరడంతో అదే పరిస్థితి ఎదురైంది. కొందరు రైతులు కూపన్ల కోసం ఎగబడటంతో హెూంగార్డు శంకర్ ఉక్కిరిబిక్కిరై కారేపల్లి పోలీసుస్టేషన్‌కు వెళ్లి తలదాచుకున్నాడు. ఈక్రమంలో 2,152 కూపన్లను రైతులకు అందజేయగా, మరో 1,600 మంది ఆందోళనకు దిగడంతో ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి అక్కడికి చేరుకుని నచ్చచెప్పారు. ఆపై అందరి పేర్లు నమోదు చేసుకుని 1,600 మంది రైతులకు ఇళ్ల వద్దే శనివారం నుంచి కూపన్లు ఇస్తామని చెప్పడంతో నిరాశగా వెనుదిరిగారు.

**11న తోపులాటలో గాయపడ్డ మహిళ మృతి**

నల్లగొండ జిల్లా అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద యూరియా కోసం జరిగిన తోపులాటలో గాయపడిన మహిళ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందింది. గోన్యాతండాకు చెందిన పాతులోతు దసి (52) ఈనెల 11న రైతు వేదిక వద్దకు యూరియా కోసం వచ్చి క్యూలో నిలబడింది. ఈ సందర్భంగా రైతుల మధ్య జరిగిన తోపులాటలో క్యూలో ఉన్న దసి కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. తోటి రైతులు ఆమెను ఆటోలో మిర్యాలగూడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. శు క్రవారం చికిత్స పొందుతూ మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



## కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : తన జన్మదినం పురస్కరించుకొని కలియుగదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఉదయం ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్ కు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. తన పుట్టినరోజును పురస్కరించుకొని వివిధ మాధ్యమాల ద్వారా శు భాకాంక్షలు తెలియజేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతో షాలతో, ఆర్థిక అభివృద్ధి సాధించాలని వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల అభిమానం, ఆశీర్వాదం ఎల్లప్పుడూ తనపై ఇలాగే ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.



## జూబ్లీ హిల్స్ ఉపఎన్నికల్లో బరిలోకి అల్ ఇండియా ఆజాద్ కాంగ్రెస్ పార్టీ

జూబ్లీ హిల్స్, 19 సెప్టెంబర్ (వాయిస్ టుడే) : జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల్లో అల్ ఇండియా ఆజాద్ కాంగ్రెస్ పార్టీ పోటీ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యామ్నాయ స్వరాన్ని అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ నాయకత్వం స్పష్టం చేసింది. జూబ్లీ హిల్స్ కేవలం ప్రతిష్టాత్మక నియోజకవర్గం మాత్రమే కాదు, హైదరాబాద్ వైవిధ్యం, అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుందని పార్టీ ప్రతినిధులు పేర్కొన్నారు. యువత ఆకాంక్షలు, సెక్యులర్ విలువలు, పారదర్శక పాలన కోసం ఇక్కడ బరిలోకి దిగుతున్నామని తెలిపారు.సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా స్థాపించబడిన అల్ ఇండియా ఆజాద్ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రంలో బలమైన పునాదులు వేసుకుంటూ వస్తోంది. స్థానిక సమస్యలపై దృష్టి సారిస్తూ, మౌలిక సదుపాయాలు, విద్య, ఉపాధి, మహిళల భద్రత వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటామని కార్యకర్తలు హామీ ఇస్తున్నారు.ప్రజల కోసం పనిచేసే నాయకత్వం జూబ్లీ హిల్స్‌కి అవసరం. కొద్ది మందికే కాకుండా ప్రతి వర్గానికి మద్దతు ఇచ్చే రాజకీయమే మా లక్ష్యం" అని పార్టీ సీనియర్ నేత అన్నారు.ఈ ప్రకటనతో జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక పోరు మరింత ఉత్కంఠగా మారనుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు...



## స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఇస్నాపూర్ మున్సిపాలిటీ రుద్రారం శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి స్వామివారికి ప్రత్యేక పూజలు మరియు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, ఆలయ పాలకమండలి సభ్యులు,మాజీ ధర్మకర్తలు శంకర్, నాయకోటి శ్రీనివాస్ గోవర్ధన్, కురుమ శ్రీనివాస్, వడ్ల కుమార్, గడ్డమీది కుమార్, స్వామి గౌడ్, శ్రీశైలం, మండలి సభ్యులు,మరియు ఆలయ జూనియర్ అసిస్టెంట్ ఈశ్వర్, ఆలయ సిబ్బంది, అర్చకులు,గ్రామ పెద్దలు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## వైకుంఠధామాలు సందర్శించిన తుంగతుర్తి రవి

**మౌలిక వసతులు కల్పించాలని మున్సిపల్ అధికారులకు వినతి.**

**2 నెలలోపు అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన కమిషనర్**

మేడిపల్లి (వాయిస్ టుడే న్యూస్) సెప్టెంబర్ 19 : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు వైకుంఠ దామాలను నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి స్థానిక వైకుంఠ దామాల నిర్వాహకులతో కలిసి సందర్శించారు.కరెంటు స్థంబాలు, సరైన లైట్లు లేకపోవడం,స్నానాల గదులకు తలుపులు లేకపోవడం వంటి మౌలిక వసతులు సరిగ్గా లేకపోవడం నేరుగా గమనించారు.తుంగతుర్తి రవి వెంటనే ఈ సమస్యలను మున్సిపల్ కమిషనర్, డీ.ఈ, ఏ.ఈ, సంబంధిత మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి,రెండు నెలలలోపు కార్పొరేషన్ పరిధిలోని అన్ని స్మశాన వాటికల్లో లైట్లు,వాటి నిర్వహన,తాగునీటి సదుపాయం వంటి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరికీ గౌరవప్రదమైన అంతిమయాత్ర కల్పించాల్సిన బాధ్యత మనపై ఉంటుందని,అందుకోసం వైకుంఠ దామాలలో అన్ని మౌలిక సౌకర్యాలు అందుబాటులో ఉండాలి,ఎక్కడా నిర్లక్ష్యం జరగకూడదని అన్నారు. తక్షణం స్పందించి అధికారులతో పరిశీలించి త్వరలో ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చిన మున్సిపల్ కమిషనర్ కు తుంగతుర్తి రవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వరద నీటి సమస్యను పరిష్కరించండి

**బండారి రవీందర్ - మేడిపల్లి మాజీ ఉపసర్పంచ్.**

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 19 మేడిపల్లి : శుక్రవారం విహారిక కాలనీ రోడ్ నెంబర్ 3, 4 వర్షపు నీరు సమస్య కొరకు కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు మేడిపల్లి మాజీ ఉపసర్పంచ్ బండారి రవీందర్ కాలనీ వాసులతో కలిసి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కి విహారికా కాలనీ వర్షపు నీరు సమస్య గురించి వివరించడం జరిగింది. కమిషనర్ వెంటనే స్పందించి వాటర్ సమస్యను త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సంఘపాక సుధాకర్, విహారిక కాలనీ పెద్దలు ఏవి రమణారెడ్డి, మల్లెల నరేందర్, యాదగిరి గౌడ్, చంద్రశేఖర్, వినోద్, పరమేష్, వేణు, ప్రదీప్ మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా సిద్ది గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ధర్మకర్తల సభ్యులు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఇస్నాపూర్ మున్సిపాలిటీ రుద్రారం శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో నేడు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జన్మదిన పురస్కరించుకుని ఉదయం పంచామృత అభిషేకం విశేష అలంకరణతో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు అనంతరం మాట్లాడుతూ పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యులు సిద్ధి గణపతి ఆశీస్సులతో మరియు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో నాలుగవసారి ఎమ్మెల్యేగా ప్రజల దీవెనలు ఉండాలని శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థాన మరియు నియోజకవర్గ వివిధ గ్రామాల అభివృద్ధి పథంలో నడిపిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆలయ తరపున మాజీ ధర్మకర్తల మండలి రుద్రారం ప్రజల మరియు %+వీ=% యువసేన తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయికోటి శ్రీనివాస్, గోవర్ధన్, శంకర్,కురుమ శ్రీనివాస్,విష్ణువర్ధన్ రెడ్డి, నాగరాజు, వడ్ల కుమార్, గడ్డమీది కుమార్, స్వామి గౌడ్,వెంకటేష్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ ఈశ్వర్, అర్చకులు మరియు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రాజు స్వామి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి 62 వ జన్మదిన సందర్భంగా హనుమాన్ మందిరంలో అన్నప్రసాద వితరణ

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో నాలుగవసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజు స్వామి.. పఠాన్ చెరు పట్టణ శాంతినగర్ హనుమాన్ మందిరంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి 62వ జన్మదిన సందర్భంగా రాజు స్వామి సుమారు 500 మందికి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి యాదమ్మ, గూడెం మధుసూదన్ రెడ్డి సతీమణి కల్పన ఇరువూరు విచ్చేసి హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాధ వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు, అనంతరం ఇరువురు మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గం ప్రజల తరఫున మా కుటుంబ సభ్యుడైన రాజు స్వామి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కి 62వ జన్మదిన శుభాకాంక్షల రాజు స్వామి మా కుటుంబంలో ఒక సభ్యుడు అతనికి ఎమ్మెల్యే చాలా అభిమానిస్తాడు జన్మదినం సందర్భంగా శాంతినగర్ హనుమాన్ మందిరం కమిటీ సభ్యులతో కలిసి ప్రసన్నాంజనేయ స్వామి ఉదయం అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు, భగవంతుని నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినందుకు మీ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అని అన్నారు, భగవంతుని ఆశీస్సులు ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాల సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఆ భగవంతుని ప్రజల ఆశీర్వాదం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ అధ్యక్షులు ఎల్లారెడ్డి,రవి, మురళి మరియు బాలయ్య కమిటీ సభ్యులు మాజీ ఎంపిపి గురుస్వామి సంజీవ రెడ్డి, గురుస్వామి శంకర్, బీజేపీ జగన్ రెడ్డి, పవన్ చారీ,కార్యకర్తలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదల ఆరోగ్యానికి తోడ్పాటు...

**లబ్ధిదారులకు రూ. 5,79,500/- విలువ గల చెక్కులు పంపిణీ చేసిన కాట శ్రీనివాస్ గౌడ్**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పేదల ఆరోగ్య సమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (%జవీ=ఖీ%) నిజమైన సంజీవనిగా మారిందని పటాన్‌చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఉదయం ఆయన నివాసంలో 11 మంది లబ్ధిదారులకు రూ. 5,79,500/- విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం కాపాడటం, పేదలకు ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి నిజమైన వరప్రసాదం, ఇప్పటి వరకు వందలాది కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందాయన్నారు. ప్రతి అర్హుడికి సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తాను" అని పేర్కొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ "ఈ ఆర్థిక సహాయం మా కుటుంబానికి పెద్ద ఊరటను ఇచ్చిందని, చికిత్స ఖర్చుల భారాన్ని తగ్గించినందుకు కాట శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు" తెలిపారు.

## GMR యువసేన నాయకులు సాయిరాం గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి 62 వ జన్మదిన వేడుకలు



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పఠాన్ చెరువు పట్టణం లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి 62వ జన్మదిన సందర్భంగా GMR యువసేన సభ్యులు షకీల్ లడ్డు, సాయిరాం గుప్తా ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ అన్న ప్రసాద వితరణ మరియు కేక్ కట్ చేశారూ వివిధ దేవాలయాలు మరియు దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్, రాష్ట్ర యువ నాయకుడు గూడెం మధుసూదన్ రెడ్డి, ఇరువురు విచ్చేసి కార్యకర్తల సమక్షంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, అనంతరం మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గం ప్రజల తరఫున ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి 62వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు యువ నాయకులు షకీల్ లడ్డు సాయిరాం గుప్తా ఆధ్వర్యంలో జన్మదినం కేక్ కట్ చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ, అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని, మరియు దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కి భగవంతుని ఆశీర్వాదంతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని పటాన్చెరువు నియోజకవర్గం ప్రజలకు అన్నా అంటే నేనున్నా ధైర్యం చెప్పే మొదటి మనిషి గూడెం మహిపాల్ రెడ్డి, పటాన్చెరు నియోజకవర్గం అనేక అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాడు ప్రజలు ఆశీర్వాదంతో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినాడు అటువంటి నాయకుడిని కి భగవంతుని ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంటూ ఇలాంటి వేడుకలను ఎన్నో జరుపుకోవాలని మనమందరం భగవంతుని ఆశీస్సులు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో %+వీ=% యువసేన సభ్యులు షకీల్ లడ్డు, సాయిరాం గుప్తా, రాష్ట్ర యువ నాయకుడు గూడెం మధుసూదన్ రెడ్డి,అమీన్పూర్ మాజీ కౌన్సిలర్ యూనూస్, మైనారిటీ టౌన్ అధ్యక్షుడు అజ్మత్, మంగలి వినోద్,ఎన్ పండరి, పవన్ చారి, అమీర్, ఖాదర్,నరేష్, సోహెల్, జీవన్, మహిళలు, కార్యకర్తలు, GMR యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్‌ను కలిసిన మాల సంఘం నేత రాహుల్



నాచారం (వాయిస్ టుడే): బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ KTRని కలిసి ఎస్సి వర్గీకరణ వలన మాలలకు జరుగుతున్న అన్యాయం రోస్టర్ పాయింట్ల వలన విద్య, ఉద్యోగ, ప్రమోషన్స్ ఎలా మాలలు అన్యాయానికి గురి అవుతున్నారో తెలియచేస్తు మీరు పార్టీ స్టాండ్ ఏంటో చెప్పాలి ఈ విషయంలో అని అడగడం జరిగింది. న్యాయపరమైనా మీరు అంశాల గురించి జరిగే ఏ చర్చలోనైనా మేము మద్దతిస్తాం అని తెలియజేశారు.



## దేశ ప్రధాని నరేంద్రమోడీ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన డాక్యుమెంటరీ వీక్షించిన బీజేపీ కుత్బుల్లాపూర్ నేతలు

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 19( వాయిస్ టుడే): భారతమాత ముద్దుబిడ్డ, దేశ ప్రధాని నరేంద్రమోడీ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన డాక్యుమెంటరీ "ఛలో జీతే హై" సుచిత్ర దగ్గర తినర్ సినీ పోలీస్ నార్త్ సిటీ థియేటర్‌లో ప్రదర్శన జరిగింది. ఈ చిత్రాన్ని వీక్షించిన వారిలో మాజీ కార్పొరేటర్ రవుల శేషగిరి, పులి బాలరాం, కంది శ్రీరాములు, నల్ల జై శంకర్ గౌడ్, సాయి నేత ,రమేష్ 132 డివిజన్ ,రమేష్ 129 డివిషన్ సతీష్ రంగంపేట,శ్యాం కిరణ్ ఇతర స్థానిక నేతలు మరియు తాదితరులు పాల్గొన్నారు. ప్రధాని బాల్యం నుంచి, దేశ సేవలోకి అడుగుపెట్టిన విధానం వరకు ప్రేరణాత్మక ఘట్టాలను చూపించే ఈ డాక్యుమెంటరీ ప్రతి భారతీయుడు తప్పక చూడదగినది. ముఖ్యంగా ఈ సినిమా ఉచితంగా అందరికీ చూపించబడుతుంది. ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయులతో కలిసి ఈ డాక్యుమెంటరీని వీక్షించి, ప్రేరణ పొందాలని మనవి.



## శరన్నవరాత్రి ఉత్సవాలకు కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానించిన సూరారం శ్రీ కట్టమైసమ్మ, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం సభ్యులు

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 19(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి తన నివాసం వద్ద సూరారం శ్రీ కట్టమైసమ్మ, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం సభ్యులు మాజీ ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానించడం జరిగింది..

అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించారు... ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శశాంక్ , ఈవో కృష్ణమాచార్యులు, మాజీ కౌన్సిలర్ జయరాం, ఆరిఫ్, కే శంకర్, గంగారం, శ్రీనివాస్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ బస్తిలో విజయదశమి

**ఉత్సవ ఆహ్వాన పత్రికలను అందజేసిన గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి**

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి**

**రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్**

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 19(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ గాజులరామారం బస్తి లో నిర్వహిస్తున్న విజయదశమి ఉత్సవ ఆహ్వాన పత్రికలను సంఘ్ ప్రముఖ జగదీష్ మరియు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో లిబిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి లి మరియు డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత ఆధ్వర్యంలో డివిజన్లోని పలు కాలనీ అధ్యక్షులకు ప్రముఖులకు వ్యాపారవేతలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు సంప్రముఖులు పాల్గొనడం జరిగింది.



## స్వచ్ఛభారత్ ప్రోగ్రాంలో పాల్గున్న బి జే పి నాయకులు..

జూబ్లీహిల్స్ 19 సెప్టెంబర్ వాయిస్ టుడే యూసఫ్ గూడ డివిజన్, హైలం కాలనీ శ్రీ. పోచమ్మ తల్లి గుడి దగ్గర మెయిన్ రోడ్ లో నెలల కొద్ది పేరుకుపోయిన చెత్తను స్వచ్ఛభారత్ ప్రోగ్రాంలో భాగంగా ఈరోజు జూబ్లీహిల్స్ అసెంబ్లీ బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొని గుడి పరిసర ప్రాంతాల్లో వీధులను శుభ్రం చేయడం జరిగింది. స్వచ్ఛభారత్ ప్రోగ్రాం లో పాల్గొన్న బిజెపి నాయకులు కుంభాల గంగరాజు, ప్రేమ్ కుమార్, పులి రామ్, బారి గల జ్ఞానేశ్వర్, బడుగు సతీష్, కాట్రాజ్, తాతా రవి, సురభి నవీన్, లక్ష్మణ్ రెడ్డి, గణేష్, కరుణ, రాణి బాయ్, భ్రమరాంబిక, సాయి, పవన్, శాంతి కుమార్, దూల సాయి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి

## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 19 (వాయిస్ టుడే): విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని కార్పొరేటర్ తెలిపారు. శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవంను పురస్కరించుకుని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ఐడి కార్డులను పంపిణీ చేశారు. మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారోత్సవంలో ఎంపికైన ఉపాధ్యాయులను సన్మానించి జ్ఞాపికను బహిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల నిస్వార్థ సేవలను ప్రశంసిస్తూ, సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకమని తెలియజేసారు. తెలంగాణ నినాదాన్ని ఉద్యమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్ళింది టీచర్లని గుర్తు చేశారు. తెలంగాణ సమాన జీవన ప్రయాణానికి దిశానిర్దేశం చేసి గురువులు సమాజ నిర్మాణానికి సిల్పులని అన్నారు. మీ ప్రేరణాత్మక సేవ దృక్పథం ప్రజల పట్ల చూపుతున్న కృతనిశ్చయం, గురువుల త్యాగమయమైన ఆత్మను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురుపూజోత్సవం రోజున ప్రతి గురువుకి కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపారు. పూర్వ విద్యార్థి అయినా కార్పొరేటర్ ఉపాధ్యాయుల పట్ల తన తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువును అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య, ఈ పాఠశాల పూర్వ విద్యార్థులు మాజీ కౌన్సిలర్లు సోమదాస్, వీరేశం గౌడ్, కే రాంచందర్, శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, పీ.ఆర్.టీ.యూ టీ.ఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు శ్యామల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, అధ్యక్షులు రాఘవేందర్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బలవంత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు తాజ్ బాబు బసవలింగం, వసుంధర, శైలజ, పి.ఆర్.టి.యు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతు, రవీందర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాల్రెడ్డి, కర్ణ, పీ.ఈ.టీ టీచర్ కేశవరెడ్డి, వీరేశం, ఎంపీపీఎస్ గోపినగర్ హెచ్ఎం శివరాజ్, ఎంపీపీఎస్ సురభి కాలనీ హెచ్ఎం పాండురంగారెడ్డి, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ కవిత, రాజ్ కుమార్, సుధాకర్ రెడ్డి, మహేష్ చారీ, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వర్చువల్ సమావేశంలో ఎన్నారైలతో మాట్లాడిన తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు



సికింద్రాబాద్, సెప్టెంబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రవాస భారతీయులు పార్టీకి, దేశానికి చేస్తున్న సేవలను తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు కొనియాడారు. శుక్రవారం తెలంగాణ బిజెపి ఎన్నారై సెల్ కన్వీనర్ పవన్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో అమెరికాలోని ప్రవాస భారతీయులతో ఆయన వర్చువల్ సమావేశం నిర్వహించారు. అనంతరం అక్టోబర్ 27న దుబాయిలో ఐపిఎఫ్ ఆధ్వర్యంలో జరిగే బతుకమ్మ సంబరాల పోస్టర్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ ఇలాంటి సమావేశాల ద్వారా ప్రవాస భారతీయులతో మాట్లాడటం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా అడపా ప్రసాద్, కృష్ణారెడ్డి, విలాస్ జంబుల, కమలాకర్లను అభినందిస్తూ ఇలాంటివి మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. దుబాయ్ లో నిర్వహించే బతుకమ్మ సంబరాలకు అందరూ తెలుగు వాళ్ళు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, మల్కాజ్గిరి రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తిరుమలరెడ్డి, ఎన్నారై సోషల్ మీడియా కన్వీనర్ రెడ్డి గారి రమేష్ రెడ్డి, హరిప్రసాద్, నవీన్ రెడ్డిలు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి సరిపోయే ఐఏఎస్ ఐపీఎస్‌లు లేరు.....

**ఉమ్మడి రాష్ట్రంలో నూ పెట్టని అతిపెద్ద రిక్రూట్మెంట్....**

**గ్రూప్ 1 అవకతవకలపై సమగ్ర విచారణ జరగాలి....**

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య....**



సికింద్రాబాద్, సెప్టెంబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో పెరిగిన జిల్లాలకు అనుగుణంగా పాలనకు సరిపోను ఐఏఎస్ ఐపీఎస్ లు లేరని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య అన్నారు. దీనివలన పాలన సామర్థ్యం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. సమర్థులైన అధికారులను నియమించినప్పుడే రాష్ట్రం వేగవంతంగా అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. శుక్రవారం విద్యానగర్ బిసి భవన్ లో తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు గవ్వల భరత్ కుమార్ ఆధ్వర్యంలో బీసీ సంఘాల కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కూడా 563 గ్రూప్ 1 అధికారులను గతంలో ఎప్పుడు రిక్రూట్ చేయలేదని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. కానీ ఈ పోస్టులలో సమర్థులు కాకుండా దొడ్డిదారిన అసమర్థులు వస్తే పరిపాలన కుప్పకూలి అవినీతిమయంతో రాష్ట్ర అభివృద్ధికి ఆటంగా మారుతుందని తెలిపారు. గ్రూప్ 1 పరీక్షల్లో అడుగడుగున తప్పిదాలు జరిగాయని వేలాది మంది జీవితాల భవిష్యత్తుతో చెలగాటం మాడారని మండిపడ్డారు. ప్రభుత్వం, సర్వీస్ కమిషన్ ఇప్పటివరకు స్పందించకపోవడం బాధాకరమని, రాష్ట్రంలో గ్రూప్స్ లో అవకతవకలు జరిగినట్టు బలమైన ఆధారాలు ఉన్నందున వెంటనే సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం ఉంటాయని హెచ్చరించారు.

## షేక్‌పేట్‌లో ముంపుప్రాంతాల పరిశీలించిన మంత్రి వివేక్ వెంకట స్వామి

జూబ్లీహిల్స్ 19 సెప్టెంబర్ (వాయిస్ టుడే): భారీ వర్షాల వల్ల షేక్ పేట్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో వరదల కారణంగా ప్రభావితమైన లోతట్టు ప్రాంతాలను పరిశీలించడం జరిగింది. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని..సమస్యల నుంచి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి వివేక్ వెంకటస్వామి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి , తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా , చైర్మన్ ఫహీం తో రహేమాత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు.. అధికారులు పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే నాయకులు, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

## బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 19(వాయిస్ టుడే): 129-సూరారం డివిజన్ షాపూర్ సంజయ్ గాంధీ నగర్ కు చెందిన భారతం ప్రభావతి భర్త బి. వెంకట్ రావు, 125 - గాజుల రామారం డివిజన్ లో నివాసం ఉండే దూదేకుల ఖలీల్ తండ్రి జలీల్ లకు ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులు భారతం ప్రభావతి (1.10 లక్షలు),దూదేకుల ఖలీల్ (2.10 లక్షలు) లకు మంజూరు చేయించి ఈరోజు చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకుల చేతులమీదుగా లబ్ధిదారుల కుటుంబసభ్యులకు అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకునే నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, సమ్మయ్య యాదవ్, సుంకరి చందు, చిన్నా చౌదరి, శివా నాయక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గిరి బలిజ జి.ఓ. 5 రద్దు చేయాలి

## కాపుల బీసీ రిజ ర్వేషన్ కోసం, సమస్యల పరిష్కారం కోసం ఆమరణ దీక్ష చేస్తా..రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్




విజయవాడ, శుక్రవారం 19 : రాష్ట్ర ప్రభుత్వం దొమ్మరుల ను వారి సామజిక గుర్తింపు మారుస్తూ గిరి బలిజగా జి ఓ నెంబర్ 5 విడుదల చేయడాన్ని ఖండిస్తునట్లు రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్ ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తప్పు పడుతూ శు క్రవారం విజయవాడ లో గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో చందు జనార్దన్ మాట్లాడుతూ కులాలమధ్య విభేదాలు సృష్టించాల్సిన అవసరం కూటమి పెద్దల కెందుకని బలిజలపై కక్ష సాధింపు విడ నాడాలని సూచించారు. తక్షణం గిరి బలిజ జి ఓ ను రద్దు చేయాలనీ డిమాండ్ చేసారు.

దశాబ్దాల నుండి పరిష్కారానికి నోచుకోనిబీసీ రిజర్వేషన్ కోసం పోరాడాలని అందుకోసం రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులుచందు జనార్దన్ ఆమరణ నిరాహార దీక్ష చేయనున్నట్లు ప్రకటించారు. కాపుజె.ఎ.సి.సమావేశం గతం లో తీర్మానించిన కాపు,బలిజ, తెలగ,ఒంటరి,తూర్పుకాపు,మున్నూరుకాపుసమస్యలపై దశలవారి ఉద్యమ కార్యాచరణను రూపొందించడమే కాక అన్ని జిల్లాలలో పర్యటనలు, సమావేశలు, రౌండ్ టేబుల్ సమావేశాలలో పాల్గొననున్నట్లు తెలిపారు,. పెద్దన్న పాత్ర పోషించి కూటమి ప్రభుత్వాన్ని కాపులు అధికారం లో కి తీస్తే బలిజ కాపు వర్గాలను అనగదో క్కుతున్నారని చందు జనార్దన్ ఆగ్రహం వ్యక్తం చేసారు.

**తీర్మానాలు:**

1)కాపు తెలగ బలిజ ఒంటరి కులాలకు ప్రత్యేక బీసీ రిజర్వేషన్ కల్పించాలని 2) సమస్యల పరిష్కారంకోసం దశలవారి ఉద్యమం జిల్లా,డివిజన్,మండల స్థాయి సమావేశాలు అనంతరం విజయవాడ, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలలో బహిరంగ సభలు

3)రాష్ట్రం లో కాపు వర్గాలపై జరిగే దాడులను అరికట్టాలని

4)కృష్ణా జిల్లాకు,ఐకాన్ బ్రిడ్జ్ కు స్వర్గీయ వంగవీటి మోహనరంగా గారిపేరు నామకరణం చెయ్యాలి, కృష్ణదేవారాయలు జయంతిని ప్రభుత్వం ఆదికారికంగా నిర్వహించాలి.

5)కాపు కార్పొరేషన్ కు ప్రతి సంవత్సరం 3000 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలి

6)హామీ మేరకు రెండు ఎకరాల్లో కాపు భవనాల నిర్మాణాలు పూర్తి చెయ్యాలి

7)కూటమి ప్రభుత్వం కాపులకు దామాషా ప్రకారం రాజకీయ,నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత నివ్వాలి

8)కాపు ఉద్యోగస్తులకు పోలీస్,రెవిన్యూ లాంటి ప్రాధాన్యత గల శాఖల్లో పోకల్ స్థానాల్లో పోస్టింగ్ లు ఇవ్వాలని ఉద్యోగుల అణచివేత పై సరైన దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి.

9)రాష్ట్ర విభజన నేపద్యం లో తెలంగాణనుండి ఏపీ లో కలిసిన 7 ముంపు మండలాల మున్నూరు కాపు కుటుంబ సభ్యుల సమస్యలను

పరిష్కరించేందుకు కృషి చేయాలని

10.యం.యస్.యం.ఇ.లో యస్.సి, యస్.టి, బి.సి, మైనారిటీమహిళలకు ఇచ్చే సబ్సిడీ 40శాతం కాపు, తెలగ, బలిజ, ఒంటరి మహిళల అమలు పనిచేయాలని. ఓ.యం.యస్22ను సవరించాలని. 11)రాజధాని ఆమరావతి లో కాపు భవనానికి 5 ఎకారాలు కేటాయించాలి. 12) స్వాతంత్ర సమరయోధుడు కన్నెగంటి హనుమంతు, కృష్ణదేవరాయలు బారీవిగ్రహలను ఆమరావతి రాజధానిలో ఏర్పాటు చేయాలి అని కోరారు, సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశం లో అగ్ర స్థాయి నాయకులు వంగ వీటి మోహన రంగా అని అటువంటి నాయకులు కి గౌరవమిస్తూ కృష్ణా జిల్లాకు వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలని డిమాండ్ చేసారు. కాపు ఉద్యోగ జేఏసీ నాయకులు సోమారౌతు రామకృష్ణ మాట్లాడుతూ కాపు ఉద్యోగస్థుల సమస్యలను కూటమి ప్రభుత్వం పాటిష్కరించాలని డిమాండ్ చేసారు.,కొండిశెట్టి రాజేందర్(ఐకాన్ గ్రూప్),, ,గంటా సాయి వరప్రసాద్ ,,,,చందు భావ నారాయణ,పెన్నేటి దామోదర్,,పాలంకి రామారావు, కొక్కిరాల సంజీవ్,వెలివెల సత్యనారాయణ,జొన్నా రాజేష్,కంది నాయుడు,నెలబండ్ల రాజు,,మసాబత్తుల శ్రీనివాస్,రామాయణపు సాంబయ్య, కటకం ధర్మారావు, తోట సాంబ శివరావు,,,అల్లం రాజేష్, పులిగడ్డ సత్యనారాయణ,ఆకుల తిరుమలరావు, ఎపు గంటి సాయి కృష్ణ, కలిగినిడి రాధా కృష్ణ తదితరులుపాల్గోన్నారు.




## ప్రభుత్వ న్యాయవాదులుగా నియమితులైన పైళ్ళ లింగారెడ్డి, బొల్లెపల్లి కుమార్‌లకు బార్ అసోసియేషన్ సభ్యుల సన్మానం

యాదాద్రి భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టులో ప్రభుత్వ న్యాయవాదులుగా శుక్రవారం నియమితులైన పైళ్ళ లింగారెడ్డికి, బొల్లెపల్లి కుమార్ లకు జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలోని సమావేశ మందిరంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా లింగారెడ్డి, కుమార్ లు మాట్లాడుతూ మమ్ములను ప్రభుత్వ న్యాయవాదులుగా నియమాకానికి సహకరించిన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి,ఆలేరు శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి,స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలకు, జిల్లా పరిధిలోని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలకు,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంకి,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ లకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని వారు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి.వి గౌడ్, అడిషనల్ పిపి వంచ దామోదర్ రెడ్డి,న్యాయవాదులు ఎం. రాజిరెడ్డి, నక్కల మల్లేశం,నరసింహ యాదవ్, బబ్బురి హరినాథ్, కేశవరెడ్డి, విద్యాసాగర్, జంగారెడ్డి, రాంమ్ రెడ్డి, జిట్ట భాస్కర్ రెడ్డి ఉపాధ్యక్షురాలు రేణుక, కోశాధికారి చంద్రశేఖర్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, సిహెచ్. ఐలయ్య,బొమ్మ వెంకటేష్, కుక్కదువ్వ కృష్ణ,బొడ్డు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ.. ప్రజలను చైతన్యపరిచేది జర్నలిస్టులు.. వారి సేవలను ప్రభుత్వం గుర్తిస్తుంది

### మోటకొండూరు ప్రెస్ క్లబ్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- అవినీతి అక్రమాలను బయిటికితీస్తూ బాహ్య ప్రపంచానికి తెలియజేస్తూ..అటు ప్రభుత్వానికీ ఇటు ప్రజలకు మధ్య వారదిగా ఉంటూ.. ప్రజలను చైతన్య పరచేది పత్రికలేనని, అందుకు నిజాయితీ నిర్భయంతో 24 గంటలు పనిచేసే జర్నలిస్టుల సహకారం ఎంతో ఉంటుందని,ప్రభుత్వం వారికి ఎంతో అండగా ఉంటూ వారికి పలు రాయితీలు కల్పిస్తుందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మోటకొండూరు మండల కేంద్రంలో నూతన ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విలేకరుల సంక్షేమం కోసం పాటు పడుతుందని అన్నారు. మారుమూల గ్రామాల నుండి మండల కేంద్రం వరకు జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలికి తీసి పరిష్కరించడంలో పార్టీలకతీతంగా కృషి చేయాలని అన్నారు. మోటకొండూర్ లో విలేకరులకు కేటాయించిన ప్లాట్ల సమస్య త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మోటకొండూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చామల మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు షేక్ ఉస్మాన్, ప్రదాన కార్యదర్శి గుర్రాల నాగరాజు, జాయింట్ సెక్రటరి సూదగాని నవీన్ గౌడ్, సహాయ కార్యదర్శులు కోల పరుషరాములు, పుల్లె నరేష్ యాదవ్, కోషాదికారి కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గట్టికొప్పుల శ్రీనివాస్,వివిధ శాఖల అధికారులు,వివిద పార్టీల నాయకులు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కలిసి జీవిస్తున్న తెగల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారు..

## ఎస్టీ జాబితా నుండి లంబాడిలను తొలగించాలనీ కుట్ర చేస్తున్నారు.

### లంబాడీల ఆత్మగౌరవ సభలో వక్తలు....



సికింద్రాబాద్, సెప్టెంబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): కలిసి జీవిస్తున్న లంబాడి తెగకు మిగతా తెగలకు చిచ్చు పెట్టాలని చూస్తున్న కొంత మంది, కార్పొరేట్ శక్తులు వాళ్ళ వెనుక ఉన్న రాజకీయ నాయకుల కుట్రలను మిగతా తెగలు అర్ధం చేసుకోవాలని, వాటిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ లంబాడీల ఆత్మగౌరవ వేదిక ఆధ్వర్యంలో లంబాడీల ఆత్మగౌరవ సభ జరిగింది. ఈ సభకు మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, రెడ్యానాయక్, అమర్ సింగ్, మాజీ ఎంపీలు ప్రో.సీతారాం నాయక్, కవిత, మాజీ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, తెగ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రనాయక్, హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ. కొంతమంది రాజకీయ ప్రయోజనాల కోసం ఎస్టీ జాబితా నుండి లంబాడిలను తొలగించాలనీ కుట్ర చేస్తున్నారని, రాజ్యాంగబద్ధంగా, పార్లమెంట్ ప్రక్రియలో భాగంగా లంబాడీలను ఏరియా రిమూవల్ రిస్ట్రిక్షన్ ఆక్ట్ 108/1976 ద్వారా జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. స్వాతంత్రం రాకముందే లంబాడి బంజారా ప్రజలను గిరిజన తెగలు గా గుర్తించారని తెలిపారు. నిజాం కాలంలోనే చేసిన జనగణన లలో లంబాడీ లను గిరిజనులు గా గుర్తించిన వాస్తవాలని తెలుసుకోవాలని, చరిత్ర తెలియకుండా కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని ఇలాంటివి మానుకోవాలని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్దన్న పాత్ర వహించి లంబాడి ఇతర తెగలకు మధ్యన జరుగుతున్న విషయం పై వెంటనే ఇరుపక్షాలను కూర్చోబెట్టి మాట్లాడాలని కోరారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి తండాకు లంబాడీ ప్రజలను చైతన్యం చేయడానికి బస్సు యాత్ర చేయబోతున్నామణి తెలిపారు. రాష్ట్ర కేబినెట్లో లంబాడి ప్రజాప్రతినిధులకు మంత్రివర్గంలో చోటు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరాటే రాజు నాయక్, నెహ్రూ నాయక్, సంపత్ నాయక్, శరత్ నాయక్, రవీందర్ నాయక్, సుబ్బు నాయక్, నాము నాయక్, అశోక్ నాయక్, విజయేందర్ నాయక్, సురేష్ నాయక్, భీమ్రావు నాయక్, మహేష్ నాయక్,రమేష్ రాథోడ్ , సురేందర్ మాజీ ట్రైకర్ చైర్మన్ రామచంద్రనాయక్, మాజీ జీసిసి చైర్మన్ వల్యా నాయక్, ప్రజాసంఘాల నాయకులు ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్, ఎల్జేఏసీ కన్వీనర్ జైసింగ్ రాథోడ్, టీచర్స్ యూనియన్ నాయకులు లక్ష్మణ్ నాయక్, హరికిషన్ నాయక్, తెలంగాణ 33 జిల్లాల ఉద్యోగ, ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## అంగవైకల్య విద్యార్థులతో బతుకమ్మ సంబరాలలో ఏనుగుల తిరుపతి

కంటోన్మెంట్: సెప్టెంబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి) : ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ హస్మత్ పెట్ లైన్ స్టోన్ కాలనీలో అంగవైకల్య విద్యార్థుల పాఠశాలలో జరిగిన బతుకమ్మ సంబరాలలో పాఠశాల యజమాన్యం పిలుపుమేరకు పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకుడు ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ ఏనుగుల తిరుపతి ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆయన విద్యార్థులతో మమేకమై తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ బతుకమ్మ పండుగ ప్రతిష్టను తెలియజేస్తూ బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సాయి,వినోద్ కుమార్, అర్జిత్ సింగ్, రమేష్, సంఘ సేవకులు రమణ, లీలా ప్రకాష్, పాఠశాల యాజమాన్యం సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కంటోన్మెంట్ వాణి ఫిర్యాదులపై అధికారులతో సమీక్ష ఎమ్మెల్యే శ్రీ గణేష్

కంటోన్మెంట్ సెప్టెంబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఇటీవల ఎమ్మెల్యే శ్రీ గణేష్ నిర్వహించిన కంటోన్మెంట్ వాణి కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొని సమస్యలపై నియోజకవర్గ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు, కంటోన్మెంట్ వాణి కార్యక్రమంలో వచ్చిన వినతి పత్రాలపై శుక్రవారం పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ సమీక్ష లో విద్యుత్ శాఖ అధికారులు సూపరిండెంట్ ఇంజనీర్ గోపయ్య డివిజనల్ ఇంజనీర్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మంతపురి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పట్టుబట్టలు" యాటను, అందజేసిన ప్రభుత్వ విప్ అయిలయ్య

యాదాద్రి భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామంలో ఇందిరమ్మ గృహప్రవేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొర్టూరి లక్ష్మీ అశోక్ లబ్ధిదారుల యొక్క ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం చేసి వారికి ఇచ్చిన మాట ప్రకారం పట్టు బట్టలు యటాను అందజేశారు. ఈ దసరా పండుగలోపు ప్రతి గ్రామంలో త్వరితగతిన ఇల్లు నిర్మాణం చేసి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేయాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు.



## యాదగిరిగుట్ట పట్టణంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని ఎస్విఎన్ పాఠశాలలో నిర్వహించిన బంగారు బతుకమ్మ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య నివాసంలో సంప్రదాయంగా బొట్టు పెట్టి ఘనంగా వేడుకలకు స్వాగతం పలికారు. అనంతరం సమావేశంలో పాల్గొన్నారు. తర్వాత విద్యార్థులతో కలసి బతుకమ్మ ఆడారు.

# రాజకీయ వ్యవస్థను భ్రష్టు పట్టించిన కేసీఆర్

**వాళ్ళు చేస్తే సంసారం..**
**వేరే వాళ్ళు చేస్తే వ్యభిచారం!**

**వ్యక్తిగత విమర్శలు**
**రాజకీయాలకు మంచిది కాదు..**

**చిలిపి పనులు చేసి దళిత బంధు,**
**బీ ఫాం అమ్ముకున్న వ్యక్తులు**

**నేను అడుక్కోలేదు..**
**వాళ్లే పిలిచి పదవులు ఇచ్చారు..**

**స్పీకర్ నిర్ణయం బట్టి భవిష్యత్తు కార్యాచరణ..**

**స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థను భ్రష్టు పట్టించిన కేసీఆర్ ఫామ్ హౌస్ లో పండుకుంటున్నాడని.. అప్పుడు లేని విలువలు ఇప్పుడే వచ్చాయా అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పదేళ్ళలో 36 మంది ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకుని ఇద్దరికి మంత్రి పదవులు ఇచ్చారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. అందులో ఏ ఒక్కరూ ఎందుకు రాజీనామా చేయలేదని మాజీ సీఎం కేసీఆర్ ని ప్రశ్నించారు. శుక్రవారం హన్మకొండలోని హరిత కాకతీయ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ "వాళ్ళు చేస్తే సంసారం.. వేరే వాళ్ళు చేస్తే వ్యభిచారమా!" అని కడియం శ్రీహరి దుయ్యబట్టారు.

**వ్యక్తిగత విమర్శలు రాజకీయాలకు మంచిది కాదు..**

కొంతమంది స్థాయిని మరచి సభ్యత, సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని కడియం శ్రీహరి విమర్శించారు. రాజకీయ విమర్శలు కాకుండా వ్యక్తిగత విమర్శలు చేయడం రాజకీయాలకు మంచిది కాదని హితవు పలికారు. వాళ్ళ లాగా నాకు మాట్లాడటం వచ్చు.. కానీ తాను చదువుకున్నానని, సమాజంలో ఉన్న మర్యాద వల్ల మాట్లాడేందుకు సభ్యత అడ్డువస్తుందని అన్నారు. వాళ్ళ వ్యాఖ్యలను వాళ్ళ విజ్ఞతకే వదిలేస్తున్ననాని తెలిపారు. 15ఏళ్ళు ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోకుండా, అవినీతి అక్రమాలకు పాల్పడుతు, చిలిపి పనులు చేసి దళిత బంధు అమ్ముకుని, బీ ఫాం అమ్ముకున్న వ్యక్తులు ఈ రోజు సుద్ద పూసల లాగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాజకీయ విధానాలపై, అభివృద్ధి పనుల పైన మాట్లాడితే సమాధానం చెప్పవచ్చు కానీ ఇలాంటి దిగజారుడు మాటలకు ఎలాంటి సమాధానం చెప్పాలని అన్నారు. ఇలాంటి వ్యక్తుల వల్లే రాజకీయాలు భ్రష్టు పడుతున్నాయని విమర్శించారు.

**నేను అడుక్కోలేదు...**
**వాళ్లే పిలిచి పదవులు ఇచ్చారు....**

నియోజకవర్గ అభివృద్దే ఎజెండాగా పని చేస్తానని, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రజలు నన్ను గెలిపించారాని కడియం అన్నారు. గత 15ఏళ్లుగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి జరిగిన నష్టాన్ని కొంతైనా పూడ్చాలనే కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నాని తెలిపారు. నేను పదవిలో ఉండి భూకబ్జాలు చేయలేదని.. సెటిల్ మెంట్లు చేయలేదని.. అవినీతి చేయలేదని స్వార్థం కోసం పని చేయలేదని అన్నారు. నాకు వచ్చిన అవకాశాలను ఉపయోంగించుకొని ఉమ్మడి జిల్లా అభివృద్ధి, నియోజకవర్గ అభివృద్ధికి మాత్రమే కృషి చేశానని తెలిపారు. నేను ఏనాడు ఎవరిని పదవులను అడుక్కో లేదని.. కేసీఆర్ ఢిల్లీలో ఉన్న నన్ను పిలిచి డిప్యూటీ సీఎం చేశారన్నారు. వ్యక్తిగతంగా నేను పార్టీ ఫిరాయింపులను సమర్థించనని కానీ వ్యక్తి గత ఇష్టాయిష్టాలకన్నా నియోజకవర్గ అభివృద్ధి ముఖ్యమని భావించి వెళ్లానని తెలిపారు.

**స్పీకర్ నిర్ణయం బట్టి భవిష్యత్తు కార్యాచరణ..**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చానని, నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నానని తెలిపారు. స్పీకర్ మా అందరికీ నోటీసులు ఇచ్చారని ఈ నెల ఆఖరు వరకు స్పీకర్ కు నా వివరణ పంపిస్తానని తెలిపారు. స్పీకర్ నిర్ణయం బట్టి భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని అన్నారు. పార్టీ మారిన వారిలో నేనే మొదటి వాడిని కాదు, చివరి వాడిని కాదని అన్నారు. నేను ఎవరి దగ్గర మోకరిల్లే వ్యక్తిని కాదని కాబట్టి కడియం శ్రీహరి ఎప్పుడూ ఐకాన్ గానే ఉంటాడని కడియం శ్రీహరి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాజీపేటలో చైన్ స్నాచింగ్..

**మడికొండలో స్నాచింగ్ మిస్?**

**కాజీపేట బాపూజీనగర్ లో 6తులాల చైన్ అపహరణ**

**నిందితుడి కోసం పోలీసు వేట..**

**ఘటనాస్థలిని పరిశీలించిన డీసీపీ, ఏసీపి**

కాజీపేట, వాయిస్ టుడే: కాజీపేటలో శుక్రవారం సాయంత్రం చైన్ స్నాచింగ్ జరిగింది. పట్టణానికి చెందిన మహిళ (55) మరో మహిళతో కలిసి సాయంత్రం వాకింగ్ ముగించుకొని ఇంటికి వెళుతున్న సమయంలో తన ఇంటికి సమీపంలోని గెత్సమనే ప్రార్థన మందిరం (బాపూజీనగర్) వెనకాల కు రాగానే ఆమె వెనకాలే ద్విచక్రవాహనం మీద గుర్తుతెలియని వ్యక్తి వచ్చి ఆమె మెడలో నుండి సుమారు ఆరు తులాల పుస్తెల తాడును తింపుకొని వెళ్లిపోయాడు. ఒక్కసారిగా జరిగిన ఘటనతో మహిళలు కొద్దిసేపటి షాక్ కు గురై తెరుకునేలోపే నిందితుడు అక్కడి నుండి పరార్ అయ్యాడు. వెంటనే వారు ఇంటికి వెళ్లి జరిగిన విషయాన్ని కుటుంబసభ్యులకు తెలుపగా కాజీపేట పోలీసులకు సమాచారం ఇవ్వడంతో విషయం తెలుసుకున్న సెంట్రల్ డీసీపీ సలీమా, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, స్థానిక సిఐ సుధాకర్ రెడ్డి ఘటనాస్థలిని పరిశీలించారు. అనంతరం భాధితులరాలిని పరామర్శించి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిందితుడి కోసం పోలీసులు బాపూజీనగర్, డిజిల్ కాలనీ, కాజీపేట ప్రాంతాల్లో సీసీ పుటేజీలను పరిశీలించారు. నిందితుడిని పట్టుకోవడం కోసం కాజీపేట పోలీసులు, క్రైం పోలీసులు వేట మొదలుపెట్టారు.

**మడికొండలో మిస్ అయిన స్నాచింగ్..?**

కాజీపేటలో చైన్ స్నాచింగ్ జరగడానికి కొద్దినిమిషాల ముందు మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖండాల దాబా ప్రాంతంలో మహిళ మెడలో నుంచి నిందితుడు చైన్ స్నాచింగ్ కు ప్రయత్నం చేసినట్టు సమాచారం. అక్కడ మహిళ నిందితుడిని పట్టుకునే ప్రయత్నం చేయగా నిందితుడు తప్పించుకున్నట్టు సమాచారం.



## బీసీ సంఘాల జేఏసీ ఐక్య చరణ కమిటీ..
## వేములవాడ అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి కి ఫిర్యాదు

రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 19)వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ అడిషనల్ ఎస్పి శేషాద్రిని రెడ్డి కి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని బీసీ సంఘాల జేఏసీ ఐక్య చరణ కమిటీ, కొనసాగుతున్న నిరసనలు, సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ను బదిలీ చేయకుంటే రెండు రోజుల్లో బీసీ సంఘాల జేఏసీ ఐక్య కార్యాచరణ ప్రకటన.. మొదట చలో సిరిసిల్ల.. తర్వాత చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటన.. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ బాధితులంతా ఒక్క తాటిపైకి వచ్చి ముఖ్యమంత్రి ఫిర్యాదు చేస్తామని, బీసీ కుల సంఘాలప్రతినిధులు కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలని వేములవాడలో అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి కి పిర్యాదు చేశారు. ప్రభుత్వం వెంటనే కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ బీసీ కావడం పై ప్రోటోకాల్ ఇవ్వలేదు.. వేములవాడలో బీసీ సంఘాల జేఏసీ నాయకులు అన్నారు.

## అత్యవసర వైద్య చికిత్సకు(ఎల్ ఓ సి)
## మంజూరు చేపించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 19) వాయిస్ టుడే: వేములవాడ నియోజకవర్గం కోనరావుపేట మండలానికి చెందిన దూరాల మౌనిక అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ,ప్రభుత్వం నుండి 1,25,000 లక్షల ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేశారు.





# రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం

రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 19) వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో, సేవా పక్షం లో భాగంగా ఈరోజు స్వచ్ఛ భారత్ కార్యక్రమం రెండవ వార్డ్, శ్రీనగర్ కాలనీ రోడ్డుచౌరస్తా వద్ద నిర్వహించారు. కార్యక్రమంలో గుంతలు పూడ్చడం, మొక్కలు నాటడం, పిచ్చి మొక్కలు, పనికిరాని కలుపు మొక్కలను తొలగించడం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టారు. ప్రజల ఆరోగ్య భద్రత, పట్టణ శుభ్రత పట్ల భాజపా ఎంత కట్టుబడి ఉందో అని అన్నారు.

సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దూమాల శ్రీకాంత్ మాట్లాడుతూ ,ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కృత స్వచ్ఛ భారత్ మిషన్ ను భాజపా కేవలం నినాదంగా కాకుండా, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే ఉద్యమంగా కొనసాగిస్తోంది. పట్టణ ప్రజల ప్రాథమిక సమస్యల పరిష్కారం మా ప్రధాన ధ్యేయం. ప్రజల పన్నులతో ఏర్పడిన మౌలిక వసతులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. గుంతలు పూడ్చడం, చెత్త తొలగించడం, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు శుభ్రతకే కాదు, ప్రజా ఆరోగ్యానికి, పర్యావరణ రక్షణకూ ఉపయోగపడతాయి. బీజేపీ మాట ఇచ్చినదాన్ని తప్పక అమలు చేస్తుంది. సిరిసిల్ల పట్టణాన్ని శుభ్రమైన, అభివృద్ధి చెందిన మోడల్ పట్టణంగా మార్చడానికి మేము కట్టుబడి ఉన్నాం." అని అన్నారు.

కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడెపు రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, జిల్లా కార్యదర్శి కర్నే హరీష్, మహిళా మోర్చా నాయకురాలు వేముల వైశాలి, పండుగ మాధవి, పట్టణ ఉపాధ్యక్షులు మోర శ్రీహరి, అంకారపు రాజు, నరసయ్య దేవరాజు, ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్, కొండ నరేష్, అధికార ప్రతినిధి చొప్పదండి శ్రీనివాస్, కార్యదర్శి సూరం వినయ్, నాయకులు చొక్కి శ్రీనివాస్, వడ్నాలశేఖర్ పాల్గొన్నారు.

## లంబాడీల ఆత్మగౌరవ సభకు తరలిన నాయకులు



తొర్రూరు,వాయిస్ టుడే19: లంబాడీల ఆత్మగౌరవ సభకు శుక్రవారం తొర్రూరు నుండి లంబాడ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా కో కన్వీనర్ దారావత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై లంబాడీల జోలికొస్తే ఊరుకోమన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కు మాదని అన్నారు.గోండు,కోయ నాయకులు లంబాడీలపై దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ దారావత్ జై సింగ్ నాయక్, గిరిజన సామాజిక వేత్త జాటోత్ సాయికృష్ణ, లెక్చరర్ మాలోత్ హరి కిషన్ నాయక్, గుగులోత్ వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రంగాసాయి పేట ఘనంగా బొడ్డెమ్మ వేడుకలు



వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 19 : తెలంగాణ పేరు చెప్పగానే గుర్తుకు వచ్చేది బతుకమ్మ పండుగ.. బతుకమ్మకు ముందు ఉల్లాసం గా జరుపుకునే బొడ్డెమ్మ వేడుకలు నగరంలోని రంగశాయిపేటలో వైభవంగా కొనసాగుతున్నాయి. నిర్వాహకులు వాడల్లో బొడ్డెమ్మలు వేసి సాంప్రదాయక వేడుకలను వారసత్వంగా మరో తరానికి అందిస్తున్నారు. బొడ్డెమ్మలకు నేడు చివరి రోజు కావటంతో శుక్రవారం వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. బొడ్డెమ్మ పీటలను అలంకరించి తీరొక్క పూలను తీసుకువచ్చి ఆట పాటలతో గౌరమ్మను కొలిచారు.

**సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్న నిర్వాహకులు**

రంగశాయిపేటలోని రామాలయం సగరవీదిలో 12 ఏళ్ళుగా బర్ల అర్చన, కొడిపాక రమ, స్వప్న, అర్చన, రమ, జమున, సునితలు బొడ్డెమ్మలు వేస్తున్నారు. తమ ఇంట్లో ఆడపిల్ల పుట్టాలని మొక్కి గత 20 ఏళ్ళుగా శివాజీనగర్ (కటికవాడ) లో రావుల కళాబాయి బొడ్డెమ్మను వేస్తుంది. బక్కివాడలో శ్రీలత, రజిత రమాదేవి, కళ్యాణి, లత, లావణ్య, శోభ, సుజాతలు కలిసి గత 25 ఏళ్ళుగా కాపువాడలో సుభాష్ సంఘంలో స్థానిక మహిళలు గత 15 ఏళ్ళుగా, ఆదర్శ కాలనీలో దుబ్యాల లక్ష్మీదేవి, బిట్ల వింధ్య, వనమంగళ శ్రీదేవి, బిట్ల గుప్తనూరి శిరీష, సోమ స్వాతి. ఆధ్వర్యంలో ఈ సంవత్సరం వేడుకల్ని ప్రారంభించారు.. యాదవ వాడలో గత 70 ఏళ్లుగా బొడ్డెమ్మ ఉత్సవాలు నిర్వహించుకుంటున్నారు.స్థానిక తెలంగాణ కాలనీలో స్థానిక మహిళలు బొడ్డెమ్మ సంబరాలు చేసుకుంటున్నారు ఈ సందర్భంగా ప్రాంతానికి చెందిన బాలికలు మహిళలు బొడ్డెమ్మలు ఆడుతూ సందడి చేశారు బొడ్డెమ్మలు వేసి సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగిస్తున్న నిర్వాహకులను పలువురు అభినందించారు.



## ఆర్ఓబి పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే

**రెండో వంతెన నిర్మాణ పనులకు వేగం చేకూర్చాలని సూచన..**

**పాత వంతెన మరమ్మతులకు రూ. 59 లక్షల నిధుల మంజూరు**

**మరమ్మత్తు పనులను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని**

కాజీపేట, వాయిస్ టుడే: కాజీపేట పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా జరుగుతున్న రైల్వే ఆర్ఓబి నిర్మాణ పనులను శుక్రవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాజీపేట ఆర్ఓబి కింద ఇప్పటికే మొదటి వంతెన పనులు పూర్తికాగా, రెండో వంతెన నిర్మాణం కొంతమేర పురోగమించిందని అన్నారు. రైల్వే అధికారుల సూచనల మేరకు ఇనుప వంతెన నిర్మాణం చేపట్టామని తెలిపారు. ప్రజలకు రవాణా సౌకర్యాలు కల్పించేందుకు, ట్రాఫిక్‌ను తగ్గించేందుకు రెండో వంతెన పనులను వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పనుల్లో ఎటువంటి ఆలస్యం జరుగకుండా చూడాలని, అనవసరమైన జాప్యాలను నివారించాలన్నారు. ఇదిలా ఉండగా, పాత వంతెన మరమ్మత్తు పనుల నిమిత్తం ప్రభుత్వం రూ.59 లక్షల నిధులను మంజూరు చేసింది. ఈ నిధులను సమర్థవంతంగా వినియోగించుకుని, వంతెనను మరింత సురక్షితంగా, వినియోగయోగ్యంగా మార్చాలని సంబంధిత ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఎమ్మెల్యే నాయిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలు, సాంకేతిక అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పాత వంతెన వద్ద మరమ్మత్తు పనుల స్థితిగతులను పరిశీలించారు. పలు సూచనలు చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పని చేయాలని కాంట్రాక్టర్లను మరియు అధికారులను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ధన్యవాదాలు



రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 19)వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్ నగర్ లో ఇందిరమ్మ ఇండ్లు తొందరగా పూర్తవుతున్నాయని, బేస్మెంట్, గోడలు, స్లాబ్ వరకు ఇంటి నిర్మాణాలు పూర్తి చేశామని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు విడుదల చేసినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి కి ఎస్సీ, ఎస్టీ, బీసీ,ముస్లిం,సంఘాల నాయకులు రొడ్డ రామచంద్రం, సతీష్, నరసయ్య, రమేష్, బాబు, నవీన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 20 సెప్టెంబరు 2025




## పే కమిషన్ జాప్యంపై రైల్వే ఉద్యోగుల ధర్నా

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : కేంద్రప్రభుత్వం 8వ పే కమిషన్ ఇస్తామని చెప్పి, ఇప్పటి వరకు ఏవిధమైన కార్యాచరణ చేపట్టక పోవడం వలన,ఆల్ ఇండియా రైల్వేమెన్ ఫెడరేషన్, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ పిలుపు మేరకు భద్రాచలం రోడ్ బ్రాంచ్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఏత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ సెక్రటరీ ఖాజా బాబా మాట్లాడుతూ పది సంవత్సరాలకు ఒకసారి అమలయ్యే పే కమిషన్ లో జాప్యం, మరోవైపు అధిక ధరలు అరకొర జీతాలతో కార్మిక లోకంలో తీవ్రనిరాశ నెలకొందని అన్నారు. ప్రభుత్వం వెంటనే పే కమిషన్ కమిటీ ఏర్పాటు చేసి జనవరి 2026 నుండి పే కమిషన్ అమలు చెయ్యాలని అన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ గోపాల్ రావు, వెంకటేశ్వర్లు, పుల్లయ్య, రామారావు, శంకర్, సంపత్, ఉదయ్, రవి, లక్ష్మణ్, పవన్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య సి.సి రోడ్లు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

చేవెళ్ల...సెప్టెంబర్19(వాయిస్ టుడే) షాబాద్ మండలం చందన్వెళ్లి గ్రామంలో సి.సి రోడ్లు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ , మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, మాజీ సర్పంచులు మహేందర్ గౌడ్, రవీంద్ర నాయక్, నాయకులు చేవెళ్ల స్వామి, వేమారెడ్డి, యాదయ్య, రాహుల్,ప్రభాకర్ రెడ్డి,కిషోర్,మాధవ్ రెడ్డి,శేఖర్ ,గౌరీ,రాఘవేందర్, శ్రీనివాస్,పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు...



## జిల్లాస్థాయి పోటీలకు గురుకుల పాఠశాల విద్యార్థులు

**ఖోఖో,వాలీబాల్,కబడ్డీ,క్రీడా పోటీలకు ఎంపిక**

నాగార్జునసాగర్ సెప్టెంబర్ 19 వాయిస్ టుడే ప్రతినిధిః తిరుమలగిరి సాగర్ మండలంలో గురువారం నిర్వహించిన మండల స్థాయి పోటీలలో నిడమనూరు మండలం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు (బాలికలు) ప్రతిభను చాటారు.డివిజన్ స్థాయి బాలికల అండర్ 17 విభాగంలో ఖో ఖో పోటీలలో రోహిణి,నికిత,సోనీ కరుణ మొదటి బహుమతి సాధించారు.జిల్లా స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైన విద్యార్థినిలు రోహిణి,కరుణ,సాయి అభిజ్ఞ,జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు చిన్నారి ఎంపికైంది.అంతకుముందు జరిగిన అండర్ 17మండల స్థాయి కబడ్డీ పోటీలలో రెండవ బహుమతి సాధించిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలికలు. ఇందు (1ఇయర్ బై పి సి),కావ్య (9th /B), శృతి (9th/B), నందిని (9th /B), హేమలత (9th /B), చందన (9th/ B), వసంత (9th/B) పోటీలలో గెలుపొందిన బాలికలకు జిల్లా మాజీ జెడ్పి కర్నాటి లింగారెడ్డి,హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి,తిరుమలగిరి సాగర్ ఎంఈఓ శ్రీను బహుమతులు అందజేశారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఉషారాణి విద్యార్థులను పి.ఈ.టి ఎం మహేశ్వరి,ఎం శ్రీదేవి లను అభినందించారు.

## డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 29: శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఇల్లందు డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించినారు.సబ్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,ఇల్లందు సీఐ సురేష్,టేకులపల్లి సీఐ సత్యనారాయణ సబ్ డివిజన్లోని ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎటువంటి నేరాలు జరగకుండా ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిత్యం అవగాహన కల్పించాలని తెలిపారు.అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకుని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.భాధితులకు అండగా ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ భాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు.అనంతరం డిఎస్పి కార్యాలయ పరిసరాలను పరిశీలించి,కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు.

# వామపక్ష భావజాలంతో యువత మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

**యువ పార్టీ సభ్యుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 19: దేశంలో పెరుగుతున్న మతోన్మాద భావజాలాన్ని తిప్పి కొట్టడానికి యువత వామపక్ష భావజాలంతో పోరాటం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు స్థానిక మంచి కంటి భవన్లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అధ్యక్షతన యువ పార్టీ సభ్యుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువకులు మత్తు పానీయాలకు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుతూ సమాజానికి ఉపయోగపడే దేశభక్తియుత పౌరులుగా తయారు కావాలని పిలుపునిచ్చారు. కులము మతము ప్రాంతం పేరుతో ప్రజలను విచ్ఛిన్నం చేసి సాంస్కృతిక జాతీయవాదాన్ని పెంచి పోషిస్తున్న నేటి తరుణంలో ప్రజలంతా సమానమేనని సమతా భావనను ఏర్పాటు చేయడానికి భారత దేశ లౌకిక తత్వాన్ని కాపాడడానికి యువత ముందుండాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువకులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకుంటున్నాయని కానీ ఈ దేశ భవిష్యత్తుకు వెన్నెముక లాగా ఉన్న యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. యువత తమ సమస్యలపై పోరాటాలు చేయకుండా జాతీయతా భావాన్ని రెచ్చగొట్టి ఇతర దేశాలు మతాలపై ద్వేషాన్ని నింపుతూ అసలు సమస్యను పక్కదారి పట్టించేందుకు పాలకు ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని ఈ కుట్రలను చైతన్యవంతంగా తిప్పి కొట్టాల్సిన బాధ్యత నేటి యువతరం పై ఉందని అన్నారు. ఈ సమాజానికి ఉపయోగపడే సామాజిక శక్తులుగా యువత అభివృద్ధి కావాల్సిన అవసరం ఉందని తద్వారా దేశానికి మరింత ఉపయోగం జరుగుతుందని అన్నారు. నేటి సమాజాన్ని పట్టిపీడిస్తున్న అవినీతి అక్రమాలు మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా తాము చైతన్యమై పోరాటాలకు రావడమే కాకుండా ప్రజలను చైతన్యం చేయాల్సిన బాధ్యత కూడా యువత తీసుకోవాలని ఆయన సూచించారు. మత్తు పానీయాలు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ సమాజ అభివృద్ధి కొరకు పాటుపడే దేశభక్తి కలిగిన యువతగా తయారు కావాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన హామీల అమలుకై ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణకై యువత మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెర పార్టీ పుల్లయ్య కారం పుల్లయ్య అన్నవరపు సత్యనారాయణ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన వెంకటేశ్వర్లు వీర్ల రమేష్ నాయకులు తులసిరామ్ ప్రసాద్ మోహన్ రావు కాట్రాల తిరుపతిరావు నిమ్మల మధు అమల రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ భద్రత బలగాలను ఎస్ పి ఎఫ్‌కు అప్పగించాలని వినతి పత్రం



నాగార్జున సాగర్,సెప్టెంబర్ 19 వాయిస్ టుడే ప్రతినిధి: నాగార్జునసాగర్ ప్రాజెక్టు భద్రతను స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ కు అప్పజెప్పాలని కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు చైర్మన్ బిపి పాండే కు నందికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ మాజీ కౌన్సిలర్ హీరేకార్ రమేష్ జి వినతి పత్రం సమర్పించారు.నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పరిశీలనకు వచ్చిన కె ఆర్ ఎం బి చైర్మన్ బిపి పాండే,కెఆర్ ఎంబి సభ్యులు కేకే జాన్గిడ్ లకు శుక్రవారం విజయ విహార్ వసతి గృహంలో వినతి పత్రం అందజేశారు,

ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 10 సంవత్సరాల కాలంలో తెలంగాణ ఎస్ పి ఎఫ్ బలగాలుతో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు పటిష్టమైన భద్రతను కల్పించారని సుమారు ఒక సంవత్సరం నుండి కేంద్ర సాయుధ బలగాలు భద్రత కల్పించుట పై చైర్మన్ ను కలిసి తక్షణమే విశాఖపట్నం బెటాలియన్ సిఆర్ పి ఎఫ్ బలగాలను ఉపసంహరించాలని,ఆయన కోరినట్లు తెలిపారు,నాగార్జునసాగర్ ప్రాజెక్టు భద్రతా విభాగాన్ని తెలంగాణ ఎస్ పిఎఫ్ బలగాలకు భద్రత అప్పజెప్పాలని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు,ఈ సందర్భంగా చైర్మన్ దీనిపై సానుకూలంగా స్పందించి పూర్తి విచారణ చేసి నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో కే ఆర్ఎం బి సభ్యులు కేకే జాన్గిడ్,కెఆర్ఎంబి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు సాగర్ డ్యాం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీతారాం,ఏ ఈ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు, నోటు పుస్తకాలు పంపిణీ

హుజూర్‌నగర్ సెప్టెంబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ మండల పరిధిలో లింగగిరి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం యూత్ ఫర్ సేవా సంస్థ క్లస్టర్ కో ఆర్డినేటర్ చిక్కుళ్ళ చరణ్ ప్రసాద్ ఆధ్వర్యంలో పూర్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిక్కుళ్ళ గోవింద్ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు 12,000 వేల రూపాయలు విలువచేసే బ్యాగులు, నోటు పుస్తకాలు, కంపాస్ బాక్సులును మండల విద్యాధికారి సైదా నాయక్ మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పెనుగొండ శ్రీనివాస్ ల చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూత్ ఫర్ సేవా సంస్థ పేద విద్యార్థులకు చేస్తున్న సేవలు అద్భుతమని, వారిని అభినందిస్తూ, విద్యార్థులు వారి సేవలు వినియోగించుకొని చదువులో బాగా రాణించాలని, మంచి పౌరులుగా తయారు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొప్పుల బ్రహ్మారెడ్డి, ఉపాధ్యాయులు శివకుమార్, సీఆర్పీలు రమేష్, బ్రహ్మం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఈఓ**




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 19: ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ లతో సమీక్షించారు. ఐడిఓసి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ వీసిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 డేటాతో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్. 2002, ప్రస్తుత ఓటరు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లకు సంబంధించి ఎన్నికల కమీషన్ నిర్దేశించిన ప్రొఫార్మా ప్రకారం రిపోర్టు తయారు చేయాలని, ఎస్.ఐ.ఆర్. సంబంధించి డెస్క్ వర్క్ సెప్టెంబర్ 24 నాటికి పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలో ఎస్.ఐ.ఆర్. సంబంధించి డెస్క్ వర్క్ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, కొత్తగూడెం ఆర్డీఓ మధు, ఎలక్షన్ సూపర్డెంట్ రంగ ప్రసాద్, ఏఈఆర్వోలు ధారా ప్రసాద్, పుల్లయ్య, తదితరులు ఎన్నికల నిర్వహణ సిబ్బంది నవీన్ పాల్గొన్నారు.

## 24 గేట్ల ద్వారా కొనసాగుతున్న వరద ప్రవాహం

**సాగర్ జలాశయం నీటిమట్టం 587.20 అడుగులు**



నాగార్జున సాగర్ సెప్టెంబర్ 19 వాయిస్ టుడే ప్రతినిధి: నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద ఉధృతి కొనసాగుతుంది శుక్రవారం సాయంత్రానికి నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 2,81,174, క్యూసెక్కుల ఇన్ ఫ్లో కొనసాగుతుంది,ఈ నేపథ్యంలో సాగర్ ప్రాజెక్ట్ అధికారులు 24 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు.18 గేట్లను 5 అడుగులు 6 గేట్లను10 అడుగుల మేర ఎత్తి 2,27,256,క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.నాగార్జునసాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 587.20 అడుగులవద్ద నీరు నిల్వవుంది.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 305.6242 టీఎంసీల నీరు నిల్వ ఉంది.జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 33,089,క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 9,500 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాల్వద్వారా 8,629 క్యూసెక్కుల నీటిని,ఎస్.ఎల్.బి.సి ద్వారా 2,400 క్యూసెక్కుల నీటిని,లోలేవల్ కెనాల్ ద్వారా 300క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.రిజర్వాయర్ నుండి మొత్తం 2,81,377 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

## న్యాయవాది అరెస్టు అప్రజాస్వామికం

హుజూర్ నగర్ సెప్టెంబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డిని అక్కడి పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి అదుపులోనికి తీసుకోవడం అప్రజాస్వామిక చర్యని పోలీసుల చర్యను న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. అలాగే నాగర్ కర్నూల్, నాంపల్లి బార్ అసోసియేషన్ ల సభ్యులైన సాయికుమార్, హనుమాన్ నాయక్ లపై ప్రతివాద కక్షిదారులు భౌతిక దాడికి పాల్పడి గాయపరచడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. అందుకు నిరసనగా హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించి వెంటనే అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దీక్షను భగ్నం చేసి అతన్ని అదుపులోకి తీసుకోవడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తమ న్యాయపరమైన హక్కును సాధించుకొనుట కొరకు ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ శాంతియుతంగా దీక్ష చేస్తున్న న్యాయవాదుల దీక్షను భగ్నం చేయడం దారుణమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా మేలుకొని న్యాయవాదుల రక్షణ కొరకు న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు పరచాలని డిమాండ్ చేశారు. తమ విధులు బహిష్కరణ కార్యక్రమానికి సహకరించాలని కోరుతూ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి లక్ష్మీ శారద, సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహాన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా లకు బార్ అసోసియేషన్ చేసిన తీర్మాన కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి చనగాని యాదగిరి, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు జక్కుల నాగేశ్వరరావు, సభ్యులు ధూళిపాల శ్రీనివాసరావు, ఎంఎస్ రాఘవరావు, కమతం నాగార్జున, కుక్కడపు సైదులు, పాలేటి శ్రీనివాసరావు, సైదా హుస్సేన్, పిడమర్తి చంద్రయ్య, రమణారెడ్డి, రామ లక్ష్మారెడ్డి, శ్రీను నాయక్, శివ కృష్ణ, ఆదాం సాహెబ్, అడవి రాముడు, రామారావు, మద్దుల నాగేశ్వరరావు, పసుపులేటి వీరు, రామినేని వెంకటేష్, మునగపాటి గోపీనాథ్, బుడిగ నరేష్, నాగపాష, గొల్ల గోపు నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్ అంశాలపై చిత్రలేఖన పోటీలు

## ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులు...

### చిత్రలేఖన పోటీలలో మొదటి బహుమతి కె.వెన్నెల, మోడల్ స్కూల్ విద్యార్థిని

వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 20 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈ రోజు పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షురాలు కాదాసు దీపికా,మహిళా మోర్చా నాయకురాలు లకావత్ శారద ఆధ్వర్యంలో ఆత్మ నిర్భర్ భారత్, వికసిత్ భారత్ అంశాలపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగింది. పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలోని 60 మంది విద్యార్థులు చిత్ర లేఖన పోటీల్లో పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీలలో మొదటి బహుమతి -కె.వెన్నెల, 10వ తరగతి,టీఎస్ మోడల్ స్కూల్, రెండోవ బహుమతి - బి. రిషికా, 9వ తరగతి, సెయింట్ జోసెఫ్ స్కూల్, మూడోవ బహుమతి- జీ. నేత్ర, 9 వ తరగతి , టీ.ఎస్. మైనారిటీ స్కూల్, కన్సోలేషన్ బహుమతులు పెన్స్ అందజేయడం



జరిగింది. ఈ సందర్భంగా హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులలోపల దేశ భక్తిని, పోటీతత్వం, దేశం పట్ల అవగాహన పెంపొందించడానికి ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్ అంశాలపై చిత్ర లేఖనం పోటీలు నిర్వహించమని తెలిపారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రపంచ దేశాలకు దీటుగా భారత్ ను విశ్వ గురువుగా నిలిపేందుకు నరేంద్ర మోదీ గారు నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. దేశంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖలోని ఉన్నత విద్యా శాఖ ద్వారా "ప్రధాన మంత్రి విద్యాలక్ష్మి (PM-విద్యాలక్ష్మి)" అనే పథకం, భారతదేశంలోని ఏ యువత నాణ్యమైన ఉన్నత విద్యను అభ్యసించకుండా ఆర్థిక పరిమితులు నిరోధించకుండా ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. పిఎం శ్రీ. పథకం ద్వారా పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పన, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన టెక్నాలజీ ల్యాబ్స్, అనేక రకాల సదుపాయాలతో పాఠశాలల అభివృద్ధి చేస్తున్నామని, అనేక సంక్షేమ పథకాలు ద్వారా విద్యార్థుల భవిష్యత్తు కోసం నరేంద్ర మోదీ పని చేస్తున్నారని తెలిపారు. దేశం వికసిత్ భారత్ గా అభివృద్ధి చెందడం కోసం మోదీ గారు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు బోడిగే వెంకటేష్, ప్రధాన కార్యదర్శి గాదాసు రాంప్రసాద్, కార్యదర్శులు బొప్పిశెట్టి సాయిరామ్,వడ్డెపల్లి లక్ష్మయ్య, అకోజు అరుణ్ కుమార్,శక్తి కేంద్ర ఇంచార్జీ నారోజు నరేష్, బీజేపీ సీనియర్ నాయకులు తోట సమ్మయ్య, వరియోగుల అనంతస్వామి, పోలోజు రవీందర్, నాయకులు ఇల్లెందుల తిరుపతి, పోగుల శేఖర్, మహిళా నాయకురాలు రేణుకా, శివాణి, లక్ష్మి, అరుణా, కావ్య, సంధ్య, రమ్య, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమానికి 2.5 క్వింటాళ్ల సన్న బియ్యం అందజేత

### - మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్



వేములవాడ, సెప్టెంబర్ 19 (వాయిస్ టుడే): ట్రస్టు ద్వారా కరోనా కష్టకాలం నుండి పేదలకు అన్నార్తులకు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి అనుపురం ఎర్రం శ్రీనివాస్ 2.5 క్వింటాళ్ల బీ.పీ.టి బియ్యం అందజేయడంతో ట్రస్టు సభ్యులు ఎర్రం శ్రీనివాస్ ను శాలువాతో సత్కరించి మెమెంటో అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. ఎర్రం శ్రీనివాస్ దాతల సహకారంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎంతో మంది పేదలకు అన్నదాన కార్యక్రమాలు, ఆపత్తులో ఉన్నవారికి దాతలనుండి విరాళాల రూపంలో సేకరించి వారికి అందించడంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ముందుందని, నేను నా వంతుగా సహకారం అందించాలన్న ఉద్దేశ్యంతో ప్రతీరోజు జరిగే అన్నదానానికి 2.5 క్వింటాళ్ల బీ.పీ.టి బియ్యం ట్రస్టు వారికి అందజేయడం జరిగిందని అన్నారు. ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ, పేదల అన్నదాన కార్యక్రమానికి బియ్యం అందించిన ఎర్రం శ్రీనివాసుని అభినందిస్తూ, ట్రస్టు ద్వారా చేసే అన్నదాన సేవాకార్యక్రమా లకు సహకారం అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు అన్నారు. ట్రస్టు సభ్యులు వొడ్యాల వేణు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పసుల శ్రీనివాస్, జిల్లెళ్ల దేవయ్య,గజ్జెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ లో జరిగే బీసీల రాజకీయ మేదో మదన సమావేశానికి బయలుదేరిన బీసీ నాయకులు



కరీంనగర్, సెప్టెంబర్ 19(వాయిస్ టుడే):బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు పెంపుపై భవిష్యత్తు కార్యాచరణ బీసీ రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా దసరా పండుగ తరువాత భువనగిరిలో లక్షలాది మందితో నిర్వహించబోయే నవంబర్ 9వ తేదీన జరిగే బహిరంగ సభ బీసీల యుద్ధభేరి ని విజయవంతం చేయడానికి మరియు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల రాజకీయ కార్యాచరణ బీసీ ఉద్యమ నిర్మాణ గ్రామ పట్టణ మండల మరియు నియోజకవర్గాల కమిటీల పట్టిష్ట పరచడం బీసీ సంక్షేమ సంఘం అనుబంధ సంఘాలను బలోపేతం చేయడానికి బీసీ విద్యార్థి యువజన ఉపాధ్యాయ ఉద్యోగ మహిళ మేధావుల కళాకారుల సంఘాల రాష్ట్రస్థాయి సభలు సమావేశాన్ని నిర్వహించడం బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్రం ఎజెండా ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్,యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ ,జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషి లక్ష్మి, పురుషోత్తం,ఆశిష్ గౌడ్ ,శ్రీనివాస్, రవీందర్ ,హుజురాబాద్ మహిళ అధ్యక్షురాలు పల్లబోయిన తిరుమల, జోలపురం శ్రావణితనుగుల సుమలత, ఆకుల తిరుమల మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసి వినతి పత్రం సమర్పించిన మున్నూరు కాపు రాష్ట్ర నేతలు

కరీంనగర్, సెప్టెంబర్ 19(వాయిస్ టుడే):మున్నూరు కాపు వృత్తి విద్యా కోర్సులకు సంబంధించి నిధులు కేటాయించాలని ,కోకపేటలో మున్నూరు కాపుల అభివృధి కేటాయించిన 5 ఎకరాల భూమిలో ఆత్మగౌరవ భవన నిర్మాణాలకు నిధులు కేటాయించాలని మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు , అధికార ప్రతినిధి మంగళారపు లక్ష్మణ్ ,బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి , ఈశంపల్లి వెంకన్న ,ఆకుల సతీష్,వైద్యుల అంజన్ కుమార్ పాల్గొన్నారు.

## పట్టణంలోని డ్రైనేజ్ వ్యవస్థను ఆధునీకరించండి

### మాజీ మేయర్ సునీల్ రావు



కరీంనగర్,సెప్టెంబర్ 19(వాయిస్ టుడే): కరీంనగర్ నగరంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అతితక్కువ సమయంలో ఎక్కువ వర్షం పడడంవల్ల డ్రైన్ కెపాసిటీ సరిపోక పాతగకట్టిన డ్రెయిన్లు దాదాపు 15, 20 సంవత్సరాల క్రితం కట్టిన డ్రైన్స్ చాలాచోట్ల కూడా డ్యామేజ్ కావడం జరిగిందని,వాటిని వెంటనే మరమ్మతులు చేసి ఇంకా ముమ్మందు డ్యామేజ్ కాకుండా చూడాలని భారతీయ జనతా పార్టీ పక్షాన మాజీ మేయర్ వై.సునీల్ రావు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ ఎందుకంటే నగరంలో కొత్తగా కట్టినటువంటి డ్రైన్స్ ఎలాంటి ఇబ్బందీ లేకపోయినా కూడా. పాతగా కట్టిన డ్రైన్స్ చాలా ప్రాంతాల్లో మరిగత రెండేళ్ల క్రితం కురిసిన మరియు ఇటీవల కాలంలో గత నెలనుంచి కురుస్తున్న వర్షాల వల్ల పాత డ్రైన్స్ చాలాచోట్లా డ్యామేజీ కావడం జరిగిందన్నారు.వాటిని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇదేకాకుండా ఈరోజు 53వ డివిజన్ కాశ్మీర్ గడ్డలో మాజీ కార్పొరేటర్ టి.చంద్రమౌళి మరియు స్థానిక నాయకులు,మున్సిపల్ అధికారులతో కలిసి అపూర్వ కాలేజ్ సమీపంలో డ్యామేజ్ అయిన డ్రైను పరిశీలించడం జరిగింది.24 సంవత్సరాల కిందట కట్టిన పెద్దమోరి ఇప్పుడు వచ్చిన వర్షాలు, స్టాం వాటర్ వల్ల డ్రైన్ లోపలి వాల్ కూలిపోవడం వలన టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి కలెక్టర్ ఆఫీస్,అంబేద్కర్ స్టేడియం గుండా కోతిరాంపూర్ దెద్దులమ్మ కుంట వరకు చాలా ప్రజలకు ప్రమాదక పరిస్థితి వున్నదని తెలిపారు.ఈ మార్గంలో చాలా స్కూల్స్,కాలేజీలు, హోటల్స్ ఉండడం వలన చాలా రద్దీగా ఉన్నందున ఎవరైనా పడితే మృతిచెందే అవకాశం ఉంటుంది. కావున వెంటనే ఈ సమస్యను సీరియస్ గా తీసుకొని వెంటనే ఈ డ్రైన్ ను రిపేరు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు చెప్పడం జరిగిందని.. వారు కూడా త్వరలోనే పనులు ప్రారంభింప చేసి 15 రోజులలో పని కంప్లీట్ చేస్తామని మాట ఇవ్వడం జరిగిందిని పేర్కొన్నారు.

## బతుకమ్మ, దసరా వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

### అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆదేశం



తిమ్మాపూర్, సెప్టెంబర్ 19(వాయిస్ టుడే):బతుకమ్మ,దసరా పండుగల నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు.ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో బతుకమ్మ, దసరా పండుగల ఏర్పాట్లపై ఎంపీడీవోలు, తహశీల్దార్లు,ఎంపీవోలు, స్పెషలాఫీసర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పండుగలు సమీపిస్తున్నందున అవసరమైన ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలన్నారు.బతుకమ్మల నిమజ్జనం రోజున బతుకమ్మలు ఆడే ప్రదేశాల్లో కాంతివంతమైన దీపాలు ఏర్పాటు చేయాలని,ఇటీవలి వర్షాలకు రోడ్లపై పడిన గుంతలను వెంటనే పూడ్చి వేయించాలని,ముఖ్యంగా డ్రైనేజీల్లోనే కాకుండా రోడ్లపైన నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలన్నారు.బతుకమ్మల నిమజ్జన ప్రాంతాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బతుకమ్మల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అపశ్రుతులు దొర్లకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చెరువులు,కుంటల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. బతుకమ్మల నిమజ్జనం రోజున ఆభరణాల అపహరణ వంటి సంఘటనలు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నందున పోలీసు అధికారులు తగిన బందోబస్తు చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్యంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. పండుగల సమీపిస్తున్నందున ప్రత్యేకాధికారులు తమకు కేటాయించిన గ్రామాలను పర్యటిస్తూ సమస్యలను తనతోపాటు పై అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు.ఆయా సమస్యలను వెంటనే సంబంధిత శాఖల అధికారులందరికీ చేరేలా వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సూచించారు.ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి నర్సింహాచార్యులు,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు వి.వి. వరలక్ష్మి, కె. ప్రవీణ్,వై.శశికళ,తహసీల్దార్లు కె.విజయ్ కుమార్,కె.శ్రీనివాస్ రెడ్డి, పి.చంద్రశేఖర్,పంచాయతీ రాజ్ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ ఎస్ మంజుల భార్గవి,ఏఈఈలు ఎ.రాజేశ్, కె.వెంకన్న,ఎ.మౌనిక,ఇరిగేషన్ ఏఈఈలు ఎండీ ఆస్మా,వి.గంగాధర్ రావు,ఈ.రాజ్ కుమార్,ఏఈ కార్తీక్, మిషన్ భగీరథ ఏఈ రమేశ్,ఎఈఈ ఎం.విలాస్,తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్, పోలీస్ సబ్ ఇన్ కె.శ్రీకాంత్ గౌడ్ (ఎల్ఎండి కాలనీ),స్పెక్టర్లు కె.స్వాతి (మానకొండూర్),జి.నరేందర్ రెడ్డి (గన్నేరువరం),బి.సౌమ్య(బెజ్జంకి) వ్యవసాయ అధికారులు,వెటర్నరీ అధికారులు,ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



## దసరా నవరాత్రులకు ఏర్పాట్లు చేస్తున్న అధికారులు



వేములవాడ, సెప్టెంబర్ 19 (వాయిస్ టుడే): దసరా నవరాత్రులు, బతుకమ్మ పండుగకు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ధర్మగుండం శుద్ధి చేయడం, ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో అలంకరించడం, స్వామివారి బంగారు-వెండి సేవ వాహనాలను శుభ్రపరచడం వంటి ఏర్పాట్లు అధికారులు చేస్తున్నారు. భక్తులు, బతుకమ్మ ఆడే మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ఆలయ అధికారులు సన్నద్ధమవుతున్నారని ఆలయ ఈవో ఎల్. రమాదేవి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. శ్రీ దేవి నవరాత్రోత్సవాలు సోమవారం నుండి 11 రోజులు జరుగనున్నాయి. ఆలయ ఆర్జిత సేవలైన నిత్య కళ్యాణములు, మహా లింగార్చన, శ్రీ సత్యనారాయణ వ్రతములు, ఆకులపూజలు, పల్లకి సేవలు నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. అభిషేకములు, అన్నపూజలు మాత్రం సమయానుకూలంగా నిర్వహించబడునని ఆలయ అధికారులు తెలిపారు.



## సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చిన అంగారిక టౌన్ షిప్ అసోసియేషన్ ప్రతినిధులు

### అభివృద్ధి పరుస్తాం అని భరోసా ఇచ్చిన సుడా చైర్మన్

కరీంనగర్, సెప్టెంబర్ 19(వాయిస్ టుడే):ప్లాట్లు అమ్మగా వచ్చిన డబ్బులన్నీ గత ప్రభుత్వం వాడుకుంది.తిమ్మపూర్ మండలం రామకృష్ణా కాలనీ లోని అంగారిక టౌన్ షిప్ ప్లాట్ల వేలం ద్వారా వచ్చిన మొత్తం దాదాపు 150 కోట్ల రూపాయలు గత ప్రభుత్వం వాడుకుందని కనీస సదుపాయాలు కల్పించాలన్న సోయి కూడా వాళ్లకు లేదని సు డా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ పెద్దలతో అధికారులతో మాట్లాడి సుడా చైర్మన్ గా శాయశక్తులా కృషి చేస్తున్నానని రెండు కోట్లతో అంతర్గత రోడ్లు ఫార్మేషన్ చేశామని 20 కోట్ల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామనీ అప్పుడు అమ్మగా మిగిలిన 32 ప్లాట్లను విక్రయించి వచ్చిన రూపాయలతో అయినా అభివృద్ధి చేయడం కోసం కలెక్టర్ ద్వారా హౌసింగ్ డిపార్ట్మెంట్ అనుమతి కోరామని నరేందర్ రెడ్డి తెలిపారు.



## మహిళలు,చిన్నారుల ఆరోగ్య సంరక్షణ కోసమే అంగన్వాడీ కేంద్రాలు

### అడిషనల్ కలెక్టర్ డా. అశ్విని తానాజీ వాకడే

కరీంనగర్, సెప్టెంబర్ 19(వాయిస్ టుడే):మహిళలు,చిన్నారుల ఆరోగ్య సంరక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నాయని అడిషనల్ కలెక్టర్ డా.అశ్విని తానాజీ వాకడే అన్నారు. కరీంనగర్లోని 48వ డివిజన్ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలు, పిల్లల ఎదుగుదల కోసం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారుమహిళలు పరిపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని,పిల్లల మానసిక వికాసాహానికి దోహదపడే ప్రోగ్రాములు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ డీ.అనూప్ కుమార్,సిపిఓ అధికారిని,వరి సిబ్బంది,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రణవ్, మెప్మ సీఈఓ స్వప్న,ఆర్.పిలు రమాదేవి,ఉమాదేవి,వనిత,ఏఎన్ఎం పులమ్మ అంగన్వాడీ టీచర్ వనజ ,పిల్ల తల్లులు పాల్గొన్నారు.